


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 11-06-2023 సంపుటి : 04 సంచిక : 249 పేజీలు : 8 వెల : రూ 3-00

## త్వరలో తెలుగుదేశం లో చేరనున్న మేకపాటి

### యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ ను కలిసి సత్కరించిన నెల్లూరు జిల్లా ఉదయగిరి వైకాపా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి



బద్వేలు తాను త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు నెల్లూరు జిల్లా ఉదయగిరి వైకాపా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర శనివారం బద్వేల్ నియోజకవర్గం లోకి వచ్చింది నియోజకవర్గంలోని అట్లూరు మండలంలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తూ వచ్చిన తర్వాత ఆయనను ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కలిసి శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. నారా లోకేష్ తో పాటు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం నారా లోకేష్ విడిది చేసిన కేంద్రంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆయనతో దాదాపు 20 నిమిషాల పాటు భేటీ అయ్యారు నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని ఇటీవల వైకాపా పార్టీ నుండి సస్పెండ్ చేసింది నారా లోకేష్ తో భేటీ అనంతరం ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కాసేపు విలేకరులతో మాట్లాడారు ఉదయగిరి ఎమ్మెల్యే అయినా తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఐదు సార్లు కలిసి విన్నవించడం జరిగిందన్నారు. కానీ పార్టీ టికెట్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రి నిరాకరించారని మరో వ్యక్తిని పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తుందని కావాలంటే ఎమ్మెల్సీ గా చేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. కానీ ఇప్పటికే తాను ఉదయగిరి ఎమ్మెల్యేగా మూడుసార్లు విజయం సాధించాలని కానీ వచ్చే ఎన్నికల్లో తనకు పార్టీ టికెట్ ఇవ్వడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పడంతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలిపారు. ఎటువంటి కారణాలు లేకుండానే తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మేకపాటి తెలిపారు. ఆ పార్టీలో ఎమ్మెల్యేలకు గౌరవ మర్యాదలు లేవని మేకపాటి ఆరోపించారు గౌరవం ఉన్నచోట తాను ఎల్లబోతున్నట్లు మేకపాటి తెలిపారు తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేలకు నాయకులకు కార్యకర్తలకు గౌరవం ఉందని అది గుర్తించి త్వరలో తాను తెలుగుదేశంలో చేరుతున్నట్లు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తనతోపాటు నెల్లూరు జిల్లాలో వెంకటగిరి ఎమ్మెల్యే మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు ఆనం రామన్నారాయణ రెడ్డి రెండు రోజుల క్రితమే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో భేటీ అయినట్లు తెలిపారు. అలాగే నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే శ్రీనివాసులు రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరెందుకు రంగం సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు. కాగా ఈనెల 13వ తేదీ నుంచి నెల్లూరు జిల్లాలో నారా లోకేష్ యువగలం పాదయాత్ర మొదలవుతుందని పాదయాత్రను నెల్లూరు జిల్లాలో విజయవంతం చేస్తామని ఇప్పటికే నాయకులు కార్యకర్తలను అభిమానులు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు వైకాపాకు రాష్ట్రంలో రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు.

## టిడిపి టిక్కెట్ దక్కకుంటే ఇండిపెండెంట్‌గా పోటీచేస్తా: కేశినేని నాని




అమరావతి: తెలుగుదేశం పార్టీ అధిష్టానంపై తిరుగుబాటు బావుటా ఎగరవేసిన విజయవాడ టిడిపి ఎంపి కేశిని నాని మళ్లీ వార్తల్లో ఎక్కారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో విజయవాడ నుంచి టిడిపి తరపున పోటీ చేసి గెలిచిన నాని 2024 ఎన్నికల్లో పార్టీ తనకు విజయవాడ టిక్కెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ ప్రకటించారు. గురువారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానంపై అనేక వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పార్టీ నాయకత్వం తనకు ఆహ్వానం పంపక పోవడం వల్లే తాను ఇటీవల రాజమండ్రిలో జరిగిన మహానాడులో పాల్గొనలేదని నాని వెల్లడించారు. పార్టీకి ఇవ్వడానికి తన వద్ద ఏమీలేకపోవడం వల్లే తాను మహానాడుకు హాజరుకాలేదని, తన నియోజకవర్గానికి ఇప్పుడు మరో ఎంపి ఇన్‌చార్జ వ్యవహరిస్తున్నారని ఆయన తన అసంతృప్తిని బయటపెట్టారు.పార్టీ నాయకత్వం మీపై వేటువేయలేదు, పార్టీ నుంచి బహిష్కరించలేదు, పార్టీ నుంచి వెళ్లిపొమ్మని కోరలేదు కదా అన్న విలేకరుల ప్రశ్నకు దీనికి ఎవరి భాష్యం వారు చెప్పుకోవచ్చంటూ ఆయన వ్యాఖ్యానించారు. విజయవాడ ప్రజలు తన పట్ల సంతృప్తిగా ఉన్నారని, ఇక్కడి ప్రజల బాగోగులే తనకు ముఖ్యం కాబట్టి తాను స్వతంత్ర అభ్యర్థిగానైనా ఇక్కడి నుంచే పోటీ చేస్తానని నాని స్పష్టం చేశారు.రెండవసారి ఎంపిగా గెలిచిన కేశినేని నాని టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడి పదవిని ఆశించినప్పటికీ ఆ పదవి గుంటూరు ఎంపి గల్లా జయదేవ్‌కు దక్కింది. దీంతో నాని తీవ్ర మనస్థాపం చెందారు. అంతేగాక, తన సోదరుడు కేశినేని శివనాథ్ టిడిపిలో చేరడం కూడా ఆయనకు మింగుడు పడలేదు. శివనాథ్ కూడా విజయవాడ లోక్‌సభ స్థానం లేదా అసెంబ్లీ స్థానం టిక్కెట్‌ను ఆశిస్తున్నారు.

## టీడీపీలోకి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు: నెల్లూరు జిల్లాలో నారా లోకేష్ యువ గళం పాదయాత్ర పూర్తయిన నేపథ్యంలో వచ్చే నెలలో తెలుగుదేశం పార్టీలో చేర నున్న ట్లు ఏపీ మాజీ మంత్రి ఆనంరామ నారాయణ రెడ్డి ప్రకటించారు. నిన్న హైదరాబాద్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో సమావేశం, ఈరోజు నెల్లూరులో టీడీపీ నేతలతో చర్చించిన అనంతరం మాజీ మంత్రి తన ప్రణాళికలను వెల్లడించారు .నెల్లూరులో నారా లోకేష్ పాదయాత్ర విజయవంతానికి అన్ని విధాలా సహకరిస్తానని రెడ్డి తెలిపారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లాకు చేరుకుంది. సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల బద్వేల్‌లో నారా లోకేష్‌తో సమావేశమైనందున టీడీపీలోకి చేరే అవకాశం ఉంది.

## అప్పుడు మా బలుపుతోనే ఓడిపోయాం: దేవినేని ఉమా

అమరావతి: వైఎస్సార్‌సీపీపై టీడీపీ నేత, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దేవినేని ఉమ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన ఉమ.. పాలించే అవకాశం కోసం ఓటర్లకు విజ్ఞప్తి చేయడం ద్వారా వైసీపీ నేతలు తమ గెలుపును ఖాయం చేసుకున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో తమ బలుపుతోనే ఓడిపోయామన్నారు. రాష్ట్రంలోని మహిళలకు మేలు చేసే లక్ష్యంతో పసుపు కుంకుమ పేరుతో ఆర్థిక సాయం సహా పలు పథకాలను టీడీపీ అమలు చేసిందని ఉమ గుర్తు చేశారు.అయితే, వారు ఎంత ప్రయత్నించినా, ఆ పార్టీ ఎన్నికల్లో ఓటమిని చవిచూసింది. అంతేకాకుండా, ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వైఎస్సార్‌సీపీ నేతలు ఓటర్ల కాళ్లు పట్టుకుని సానుభూతి పొందాలని చూస్తున్నారని ఉమ ఆరోపించారు. ఈ ఆరోపణలతో పాటు మైలవరం, నందిగామలో వైసీపీ నేతలు సాగిస్తున్న దోపిడీని ఉమ విమర్శించారు. ముఖ్యంగా మైలవరం, జగ్గయ్యపేటలో తండ్రీకొడుకులు అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్నారని ఉమ పేర్కొన్నారు.



## ఎపిలో బిజెపి అగ్రనేతల పర్యటన

### ఎన్నికల వేళ మోడీ విజయాలపై ప్రచారం
### విభజన హామీలపై 9 ఏళ్లుగా శూన్యహస్తం

అమరావతి,జూన్10 : తెలంగాణతో పోలిస్తే..ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఉనికి అంతంత మాత్రమే. ఈ 9 ఏళ్లలో విభజిత ఎపికి బిజెపి చేసింది శూన్యం. అయితే 9 ఏళ్ల మోడీ పాలనపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇకపోతే బిజెపి అచేతనం వల్లనే అమరావతి, పోలవరం పడకేశాయి. విభజన హామీలను తుంగలో తొక్కారు. విశాఖ ఉక్కును తుక్కుగా అమ్మారు. అయినా అక్కడ నిలదొక్కు కోవాలన్న యావ మాత్ర తగ్గలేదు. రానున్న ఏడాదిలో ఎన్నికలు వస్తున్న వేళ ఇద్దరు భాజాపా అగ్రనేతలు రెండు రోజుల వ్యవధిలో రెండు సభల్లో పాల్గొనబోతున్నారు. అమిత్ షా విశాఖలో, బీజేపీ అధ్యక్షుడు నడ్డా తిరుపతిలో సభలు పెడుతున్నారు. ఈ ఇద్దరు నేతల బహిరంగసభలపై ఈ సారి రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఎందుకంటే వీరు కొత్తగా ఏమైనా చెబుతారా అన్న ఆత్రుత ఉంది. జనసేన పార్టీ మాతోనే ఉందని బీజేపీ రాష్ట్రస్థాయి నేతలు చెబుతున్నారు. కానీ జనసేన మాత్రం తాము టీడీపీతో ఉన్నామన్న సంకేతాలు ఇస్తున్నారు. అదే సమయంలో బీజేపీ అగ్రనేతల వద్దకు టీడీపీ, వైసీపీ నేతలు వెళ్తున్నారు. సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందుకే పొత్తులపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో బిజెపి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న ఆసక్తి ఉంది. కేవలం కేంద్రంలో అధికారంలో ఉందన్న ఒకేఒక కారణంతో వీరంతా బిజెపిని ఆదరిస్తున్నారు. నిజానికి ఢిల్లీ పెద్దలు ఏపీ రాజకీయాల విషయంలో ఏం ఆఓచన చేస్తున్నారో రాష్ట్ర నేతలకు పెద్దగా తెలియడం లేదు. జగన్ మోహన్ రెడ్డి సీఎం హోదాలో ఢిల్లీ వెళ్లి అమిత్ షాను కలుస్తున్నారు. రాజకీయం లేదని అధికారికం అని చెప్పుకోవడానికి అవకాశం ఉంది. కానీ టీడీపీ అధినేత చంద్రబాబు కూడా ఢిల్లీ వెళ్లి అమిత్ షాను కలిశారు. దీంతో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో ఏపీ బీజేపీ నేతలు పడిపోయారు. ఇలా భేటీలు జరిగాయి.. కదా పొత్తులుంటాయా అని అడుగుతున్న వారికి ఏపీ బీజేపీ నేతలు సమాధానం చెప్పలేకపోతున్నారు. తమకు సమాచారం లేదని వారు వాపోతున్నారు. చంద్రబాబు ఎన్డీఏలో చేరకుండా ఉండేందుకే ఆయనీ నిర్ణయం తీసుకున్నారని చెప్పుకున్నారు. తర్వాత టీడీపీతో పొత్తు ఖరారైందని.. బీజేపీకి పార్లమెంట్ సీట్లు ఇస్తారన్న ప్రచారం కూడా జరిగింది. కానీ ఇవన్నీ ఊహాగానాలే. చంద్రబాబు తాను అమిత్ షాతో భేటీ అయ్యానని కూడా ఎక్కడా చెప్పడం లేదు. రాష్ట్రం కోసమే తాను సమావేశాలు నిర్వహిస్తున్నానని.. పొత్తుల గురించి ఎవరూ మాట్లాడవద్దని చెబుతున్నారు. ఇది బీజేపీ నేతలకు మరింత ఇబ్బందికరంగా మారింది. తాము ఏం చేయాలో తెలియక తికమక పడుతున్నారు. ఏపీలో రెండు ప్రాంతీయ పార్టీల నాయకులూ బీజేపీకి తాము దూరం కాదు అన్న అభిప్రాయాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తున్నారన్నది నిజం. ఈ సమయంలో ఏపీలో ఎలాంటి రాజకీయ వ్యూహంతో ముందుకెళ్లాలా అన్నది బీజేపీ నేతలకు పజిల్ గా మారింది. అమిత్ షా, నడ్డాలు ఈ మేరకు వారికి క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వంపై రాజకీయం విమర్శలు చేస్తే.. వైసీపీకి ఈ సారి పరోక్ష మద్దతు కూడా ఉండదని చెప్పినట్లవుతుందని అంటున్నారు . కేంద్ర ప్రభుత్వ పాలనా విజయాల గురించి ప్రచారం చేసుకుని వెళ్లిపోతే.. ఏపీ విషయంలో హైకమాండ్ లోనే గందరగోళం ఉందన్న అభిప్రాయం బలపడుతుంది.

## బాబు.. దేవుడితో పరాచకాలాడితేఇంకా పాతాళానికి పోతావ్: కొట్టు సత్యనారాయణ



పశ్చిమగోదావరి: టీడీపీ అధినేత చంద్రబాబుపై డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ సీరియస్ అయ్యారు. దేవాదాయ శాఖ, యజ్ఞాలపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ధార్మిక పరిషత్, ఆగమ సలహా మండలి సూచనలతోనే యజ్ఞం చేసినట్టు మంత్రి స్పష్టం చేశారు.కాగా, మంత్రి కొట్టు సత్యనారాయణ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబూ.. దేవుడితో పరాచకాడితే ఇంకా పాతాళానికి పోతావ్. మోసం, దగా, వెన్నుపోటు, అవినీతిని కలిపితే అదే చంద్రబాబు. నైతిక విలువలు లేని ఏకైన రాజకీయ నాయకుడు చంద్రబాబు. అధికారం కోసం బాబు అబద్ధాలు, అడ్డదారులు తొక్కుతున్నాడు. చంద్రబాబు 14ఏళ్లు సీఎంగా చేసి ఏపీని పాతాళానికి తొక్కేసాడు. 2019లో ప్రజలు ఛీకొట్టినా మళ్లీ మాయమాటలు చెబుతున్నాడు. చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్ర రాజకీయాల్లో ఉండటం దురదృష్టం. చంద్రబాబువి దిగజారుడు రాజకీయాలు. అవినీతి అనకొండ చంద్రబాబు. బాబు రెండెకరాల నుంచి రూ.లక్ష కోట్లకు ఎలా పడగలెత్తాడు. చంద్రబాబు పాలనలో అంతా దుర్భిక్షం, కరువు కాటకాలే. 2024 ఎన్నికల్లో బాబుకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హాస్టల్ లో సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

### ప్రతి హాస్టల్ కు రెగ్యులర్ వార్డెన్లను నియమించాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్

నందికొట్కూరు :--జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్ డిమాండ్ చేశారు. నందికొట్కూరు పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్ మాట్లాడుతూ.... ఈనెల 12 నుంచి పాఠశాలలో పునప్రారంభం అవుతున్న సందర్భంగా హాస్టల్లో మౌలిక వసతులైన త్రాగునీరు, ఫ్యాన్లు,లైట్లు,బాత్రూమ్స్ వంటి వసతులు పనిచేస్తున్నాయ అని పరిశీలించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.. అందువల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారని కావున అధికారుల స్పందించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు అదేవిధంగా.. ఖాళీగా ఉన్న వార్డెన్,వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని. ప్రతి హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్ నియమించాలని డిమాండ్ చేశారు.. స్థానికంగా లేని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం హాస్టల్లో విద్యార్థులకు పెట్టాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ గా హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకునెంత వరకు పోరాడతామని హెచ్చరించారు.

## బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సంఘాల కార్యాచరణ

విశాఖపట్నం బిజెపి ప్రభుత్వానికి వ్యతిరే కంగా ప్రజా సం ఘాలన్నీ ఏకమవుతు న్నాయి. భారత్ బచావో పేరుతో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సద స్సులు, మహాసభలు నిర్వహిస్తున్నా రు. ఇందులో భాగంగా విశాఖ నగరం లోని పౌర గ్రంథాలయంలో జిల్లా స్థాయి సదస్సు, మహాసభ నిర్వహిం చారు. కార్యక్రమంలో నగరంలో ఉన్న టువంటి ప్రజా సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్ బచావో ఉత్తరాం ధ్ర కన్వీనర్ డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజ లపై విపరీతమైన ధరల భారం మోపడమే కాకుండా అనేక ప్రజా వ్యతిరేక విధానాలు బిజెపి అనుసరిస్తుం దని, ఇవన్నీ వార్డు స్థాయిలో ప్రజలకు తెలియజేసేం దుకు భారత్ బచావో మూమెంట్ కృషి చేస్తుందని తెలిపారు.

# సంపాదకీయం

ఆదివారం 11-06-2023

## బిగ్ ప్లాన్ లో బీజేపీ, కాంగ్రెస్

2024 ఎన్నికలకు బీజేపీ బిగ్ ప్లాన్ సిద్ధం చేసుకుంటోంది. అటు కాంగ్రెస్ విపక్షాలను ఒక్కటి చేసే పనిలో బిజీగా ఉంది. అయితే...బీజేపీ ప్లాన్ కాస్త భారీగా ఉన్నట్టుగానే తెలుస్తోంది. దేశంలోనే అత్యధిక ఎంపీ సీట్‌లు ఉన్న యూపీపై స్పెషల్ ఇంట్రెస్ట్ పెడుతోంది కాషాయ పార్టీ. యూపీలో 80 ఎంపీ స్థానాలున్నాయి. ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకుని అత్యధిక సీట్లు సాధిస్తే బీజేపీకి పట్టు దొరుకుతుంది. అందుకే...ఇక్కడ కుల సమీకరణలపై దృష్టి పెట్టింది. ఓబీసీ ఓటర్లను ఆకట్టుకోవాలని భావిస్తోంది. అందుకు తగ్గ బ్రహ్మాస్త్రం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే ఓబీసీ వర్గానికి చెందిన కీలక నేతలు, ఓటర్లతో ప్రత్యేకంగా చర్చించనుంది. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ వర్గంలో వెనకబడిన వాళ్లకు సంక్షేమ ఫలాలు అందేలా వ్యూహాలు రచించనుంది. వీటితో పాటు ఓబీసీ మోర్చా నేతృత్వంలో "థాంక్యూ మోదీ" కాన్ఫరెన్స్ ఏర్పాటుచేయనుంది. యూపీలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ కాన్ఫరెన్స్ నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. అన్ని జిల్లాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేస్తూ...ఓబీసీ ఓటర్లకు దగ్గరవ్వాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు కార్యకర్తలు. ఓబీసీ వర్గానికి చెందిన డాక్టర్లు, సాధువులు, సైంటిస్ట్‌లు, ఆఫీసర్లు, టీచర్లు..ఇలా అందరితోనూ చర్చలు జరిపి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఓబీసీ కాన్ఫరెన్స్‌లో మోదీ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించడంతో పాటు ఈ వర్గ ప్రజలకు ఉన్న హక్కులపైనా అవగాహన కల్పించనుంది. నీట్ ఎగ్జామ్‌లో ఓబీసీ విద్యార్థులకు 27% రిజర్వేషన్‌లు కల్పిస్తామని హామీ ఇవ్వనుంది. అంతే కాదు. మోదీ కేబినెట్‌లోనూ ఓబీసీ నేతలే ఎక్కువ మంది ఉండేలా జాగ్రత్త పడనుంది. ప్రస్తుత మోదీ కేబినెట్‌లో 35% మంది ఈ వర్గానికి చెందిన వాళ్లే కావడం గమనించాల్సిన విషయం. జూన్ 14 నుంచి 20వ తేదీ వరకూ ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని హైకమాండ్ రెడీ అవుతోంది. కర్ణాటక ఎన్నికల తరవాత బీజేపీ ఆత్మపరిశీలనలో పడింది. అటు ఆర్‌ఎస్ఎస్ కూడా బీజేపీకి కీలక సలహాలిచ్చింది. ఫలితంగా..అధిష్ఠానం అప్రమత్తమైం ఇప్పటి నుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలని చూస్తోంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బీజేపీకి కీలక సలహా ఇచ్చింది. "ఆత్మపరిశీలన" చేసుకోండి అని సూచించింది. అంతే కాదు. లోకల్‌గా క్యాడర్ పెంచుకోకుండా ఏ రాష్ట్రంలోనైనా గెలవడం కష్టమేనని తేల్చి చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మా, హిందుత్వ రాజకీయాలు అన్ని చోట్లా పని చేయవని స్పష్టం చేసింది. ఎన్నికల్లో గెలవడానికి ఇవి మాత్రమే సరిపోవని వెల్లడించింది. ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరాన్నీ గుర్తు చేసింది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించడానికి గల కారణాలనూ ప్రస్తావించింది ఆర్‌ఎస్ఎస్ .కర్ణాటకలో బీజేపీ జాతీయ రాజకీయాల గురించి పదేపదే ప్రస్తావించిందని చెప్పిన ఆర్‌ఎస్ఎస్..కాంగ్రెస్ పూర్తిగా స్థానిక సమస్యలపై దృష్టి పెట్టిందని వివరించింది. కాంగ్రెస్ ఘన విజయం సాధించడానికి ఇదే కారణమని తెలిపింది. ఇక్కడ కుల రాజకీయాలతో ఓట్లు రాబట్టుకోవాలని చూశారని...కానీ కర్ణాటక ఓటర్లు దాన్ని పెద్దగా పట్టించుకోలేదని స్పష్టం చేసింది సంఘ్. మరో వైపు కాంగ్రెస్ సీనియర్ నేత,స్టార్ క్యాంపెయినర్ ప్రియాంక గాంధీ 2024 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నారు. విశ్వసనీయ వర్గాలు ఇదే విషయం చెబుతున్నాయి. సీనియర్ నేతలంతా సమావేశమయ్యాక...హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సోనియా గాంధీ ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి బదులుగా...ఆమె విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నారట. దేశవ్యాప్తంగా స్టార్ క్యాంపెయినర్‌గా ఆమె ప్రచారం చేస్తారట. కేవలం యూపీలో ప్రచారానికి పరిమితం కాకుండా..రాజ్యసభలోనూ ఆమె ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఆమెకు హైకమాండ్ అవకాశం కట్టబెడతారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని ఓ రాజ్యసభ ఎంపీ రాజీనామా చేయడం వల్ల ఆ సీటుని భర్తీ చేసేందుకు ప్రియాంక గాంధీకి అవకాశమివ్వనుంది అధిష్ఠానం. ఎన్నికల్లో పోటీ చేస్తే..ప్రచారంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడం సాధ్యం కాదని భావిస్తోంది హైకమాండ్. అయితే..కొందరు నేతలు మాత్రం "ప్రియాంక గాంధీ పోటీ చేస్తే బాగుంటుంది" అన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్టు సమాచారం. యూపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచీ ఆమె తప్పుకుంటారని మరో సమాచారం. కాంగ్రెస్‌కి గెలిచే అవకాశం ఉన్న రాష్ట్రాల్లో ఆమె భారీ ఎత్తున ప్రచారం చేయనున్నారు. అమెథీ నియోజకవర్గంపై ఏ మాత్రం ఇంట్రెస్ట్ చూపించడం లేదు కాంగ్రెస్. అంతే కాదు. అసలు అక్కడ ఏ అభ్యర్థినీ నిలబెట్టకూడదని నిర్ణయం తీసుకున్నట్టు కూడా తెలుస్తోంది. ప్రధాని అభ్యర్థిని ప్రకటించకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాలని కాంగ్రెస్ భావిస్తోంది. అలా అయితే...మిత్రపక్షాలకూ ఎలాంటి ఇబ్బంది ఉండదని కొందరు సలహా ఇచ్చారట. చాలా రోజులుగా ప్రియాంక గాంధీ తన క్యాంపెయినింగ్ స్టైల్ మార్చేశారు. గతంలో కన్నా చాలా వాడిగా విమర్శలు చేస్తున్నారు. మోదీ సర్కార్‌పై మండి పడుతున్నారు. గతేడాది జరిగిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో హిమాచల్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ విజయం వెనక ఉన్నది ప్రియాంక గాంధీయే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కీలక నేతలందరితోనూ కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజల్ని ఆకట్టుకున్నారు. బీజేపీ నేతలు పదేపదే "పరివార రాజకీయాలు" అని విమర్శిస్తున్నా...అందుకు తగ్గ కౌంటర్ ఇస్తూ వస్తున్నారు ప్రియాంక గాంధీ. ముఖ్యంగా ప్రధాని మోదీని టార్గెట్ చేసుకుని గట్టిగానే బదులు చెబుతున్నారు. ఆమెకు తోడు రాహుల్ గాంధీ కూడా స్వరం మార్చారు. "తగ్గేదే లేదు" అనే స్థాయిలో మోదీ సర్కార్‌పై విరుచుకు పడుతున్నారు.

# రాష్ట్రంలో గమ్మత్తయిన రాజకీయాలు

**నతేలరను కాపాడుకునే యత్నాల్లో బిజెపి**

**చేరికలతో బలపడాలన్న యోచనలో కాంగ్రెస్**

**మళ్లీ అధికారం లక్ష్యంగా బిఆర్ఎస్ ఎత్తులు**

హైదరాబాద్,జూన్10 : రాష్ట్రంలో గమ్మత్తయిన రాజకీయాలు నడుస్తున్నాయి. బిజెపి డైలామాలో పడింది. కాంగ్రెస్‌లో ఊపు వచ్చింది. అయినా గెలుపు తమదే అన్న ధీమాలో అధికార బిఆర్ఎస్ ఉంది. కర్నాటక ఫలితాల తరవాత బిజెపి ఎదుగుదల అన్నది ఒక్కసారిగా మారిపోయింది. కర్నాటక ఫలితాల తరవాత పరిస్థితి తెలంగాణలో కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతోంది. కాంగ్రెస్ ఎదుగుదల కూడా టిఆర్ఎస్‌ను భయపెడుతోందా... అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కర్నాటక ఫలితం తరవాత టిఆర్ఎస్ రూటు మార్చడానికి కారణం ఏమిటి అన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ధాన్యం విషయంలో అనవసర వ్యతిరేకతలను టిఆర్ఎస్ మూటగట్టుకుంటోందని గుర్తించడం లేదు. ఈ క్రమంలో బిజెపి బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు ఏవీ పనికి రావడం లేదు. ప్రజల్లో ఎందుకు వ్యతిరేకత ఉందో కూడా బిజెపి అగ్రనాయకత్వం గుర్తించడం లేదు. పార్టీలోకి వివిధ కారాణలతో చేరిన వారు ఇప్పుడు తమ దారి చూసుకుంటున్నారన్న భయం బిజెపిని వెన్నాడుతోంది. తెలంగాన బిజెపిలో రెండురకాల నేతలు ఉన్నారు. కొందరు స్వయంగా బిజెపిలో ఎదిగిన వారు కాకగా.. కొందరు వివిధ కారణాలతో ఆ పార్టీలో చేరిన వారు. వారిలో ఈటెల రాజేందర్, వివేక్, డికె అరుణ, పొంగులేటి సుధాకర్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి,దిలీప్ కుమార్ వంటి వారు ఉన్నారు. వీరంతా మళ్లీ పార్టీ వీడే ప్రమాదం ఉందన్న సంకేతాలు బిజెపికి వెళ్లాయి. వీరు తమరాజకీయ అవసరాల కోసం అటు కాంగ్రెస్ లేదా, ఇటు బిఆర్ఎస్‌లోకి వెళ్లే అవకాశం ఉంది. బిఆర్ఎస్ కూడా పార్టీని వీడిన వారి విషయంలో పెద్దగా కఠినంగా ఉండాల్సిన అవసరం లేదు. అసవరమైతే వారిని తిరిగి వెనక్కి తెచ్చుకునే వ్యూహంలో ఉంది. ఈ క్రమంలో ఇతరపార్టీల నుంచి వచ్చి బిజెపిలో ఉంటున్న వారిని కాపాడుకునేందుకు బిజెపి యత్నాలు మొదలు పెట్టింది. వారికి పార్టీ పరంగా పదవులు అప్పగించి..ఇతరపార్టీల వైపుచూడకుండా చేయాలని చూస్తోంది. ఈ క్రమంలోనే ఈటెల, డికె అరుణ లాంటి వారికి పదవులు అప్పగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇదే సందర్భంలో బీజేపీ పట్ల బిఆర్ఎస్ తప్పనిసరి పరిస్థితిలో తన విధానం మార్చుకోవాల్సి వచ్చింది. తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు దానిని సూచిస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ వర్గాలలో ఫ్రెండ్లీ పార్టీగా పేరున్న తెలంగాణ రాష్ట్ర సమితి చివరకు ఎదరుదాడికి దిగే పరిస్థితి తెచ్చుకోవడం వెనక బిజెపి బలపడకుండా చూడలన్న లక్ష్యం తప్ప మరోటి కాదు. తెలంగాణలో పెరుగుతున్న బీజేపీ బలానికి నిదర్శనంగా విశ్లేషకులు ఈ పరిణామాలను చూస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో నాలుగు లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడం ద్వారా కమలం పార్టీ పుంజుకుంది. నిజామాబాద్‌లో బీజేపీ అభ్యర్థి చేతిలో కేసీఆర్ కూతురు కవిత ఓటమి పాలైంది. దాంతో టీఆర్ఎస్ అప్రమత్తమైంది. ఆ తర్వాత దుబ్బాక ఉప ఎన్నిక, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ ప్రదర్శన టీఆర్ఎస్‌లో గుబులు రేపింది. హుజూరాబాద్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ ఓటమి కేసీఆర్ కు పెద్ద షాక్ అని చెప్పాలి. తెలంగాణలో బీజేపీ ఎదుగుదల కేసీఆర్ ఆందోళనకు కారణం కావచ్చు. బహుశా ఆందుకే ఆయన జాతీయ పార్టీతో మోడీని ఢీకొనాలని తలచారు. కమ్యూనిస్టులను అక్కున చేర్చుకున్నారు, మునుగోడుతో వారు దగ్గరయ్యారు. అయితే కాలక్రమంలో వారిని తట్టుకోవడం కూడా కష్టమే. ఎందుకుంటే వారు సీట్లకోసం ఎంతకైనా తెగిస్తారు. ఇంతకాలం 2023 ఎన్నికల్లో బీజేపీయే తన ప్రత్యర్థిగా కేసీఆర్ డిసైడ్ అయ్యారని ప్రచారం చేస్తూ వచ్చారు. కర్నాటకతో కెసిఆర్ కాంగ్రెస్ తమ ప్రధాన శత్రువుగా గుర్తించారు. అయితే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో బిఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నా ఆశ్చర్యం లేదని కమలం పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. మరో ఐదారు నెలల్లో ఎన్నికలు రానున్న క్రమంలో ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయా అన్నది చూడాలి.

## జగన్ ను చూసి టీడీపీ నేర్చుకోవాలి

విజయవాడ, జూన్ 10,మంత్రులంతా తనను, టీడీపీని తిట్టడానికి తప్ప వేరే పని చేయడం లేదన్న చంద్రబాబు కామెంట్స్‌పై సీరియస్ అయ్యారు మంత్రిజోగి రమేష్. ఆరిపోయిన పార్టీకి చంద్రబాబు అధ్యక్షుడని ఆయన్ని తిట్టాల్సిన అవసరం టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేన్నారు. ఆయన జీవితం గురించి ఐటీడీపీకి తెలియదా అని ప్రశ్నించారు. అమరావతిలోని వైసీపీ పార్టీకార్యాలయంలో మాట్లాడిన జోగి రమేష్ తీవ్ర పదజాలంతో విరుచుకు పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు జోగి రమేష్. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చాలా హామీలు ఇచ్చారని వాటిలో ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి 12 సిలిండర్లు ఇస్తామని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. డ్వాక్రా రుమాఫీ ఏమైందని నిలదీశారు. నిరుద్యోగ భృతి కూడా ఇవ్వకుండా మోసం చేశారన్నారు. మంచి నీళ్లు ఇవ్వలేదు కానీ ఇంటింటికీ మద్యం సరఫరా చేశారని ఆరోపించారు. అప్పుడు హామీలు అమలు చేయలేదు కానీ ఇప్పుడు మాత్రం కొత్తగా పీ-4 అనే మంత్రం అందుకున్నారని ఎద్దేవా చేశారు జోగి రమేష్. మంత్రాలకు చింతకాయలు రాలుతాయా చంద్రబాబూ అని నిలదీశారు.. పేదలను ధనవంతులను చేస్తానంటున్న చంద్రబాబు.. ఇళ్లు ఇస్తుంటే కోర్టులకు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. మాట ఇస్తే చేసేందుకు ఎంతవరకైనా వెళ్లే జగన్ ను చూసి చంద్రబాబు నేర్చుకోవాలన్నారు. చంద్రబాబు హయాంలో పూర్తి కాని భోగాపురం ఇప్పుడు శరవేగంగా జరుగుతోందన్నారు జోగి రమేష్. పోలవరం ప్రాజెక్టు పనులు కూడా వేగంగా సాగుతున్నాయని తెలిపారు. చంద్రబాబు మాత్రం దీన్ని ఏటీఎంలా వాడుకున్నారని విమర్శించారు. పనులు చేయాలంటే కావాల్సింది మంత్రాలు కాదని... యుక్తి, ధీరత్వం కావాలన్నారు. తామంతా ప్రజలు ఎన్నుకుంటే పదవుల్లో ఉన్నామన్నారు జోగి రమేష్. లోకేష్‌లా అడ్డంగా పదవుల్లోకి రాలేదన్నారు. తాము పప్పులం కాదన్నారు. ఉప్పుకారం తిని దమ్ముగా అధికారంలోకి వచ్చామని చెప్పుకొచ్చారు. జగన్ కేబినెట్‌లో ఉన్నందుకు తామంతా గర్వపడుతున్నామన్నారు జోగి రమేష్. తమపై చంద్రబాబు సెటైర్లు బాగా వేశారని.... పది ఇళ్లు కూడా కట్టలేదన్నారని కానీ కట్టిన ఇళ్లు చూపిస్తాం వస్తారా అని ప్రశ్నించారు జోగి రమేష్. తలకిందులుగా తపస్సు చేసినా... పాదయాత్ర అని పొర్లు దండాలు పెట్టినా లోకేష్‌ను ప్రజలు ఎన్నుకోలేరని అన్నారు. లోకేష్‌ను కన్నందుకు చంద్రబాబు సిగ్గుపడాలని కామెంట్ చేశారు. లోకేష్ లాంటి పిల్లకుంకతో జగన్ చర్చకు రావడమేంటని ప్రశ్నించారు. లోకేష్ తన ఒళ్లును తగ్గించుకోవడానికి మాత్రమే పాదయాత్ర చేస్తున్నారని విమర్సించారు. ఉదయం లేచింది మొదలు తనను తిట్టడమే మంత్రులకు పెద్దపని ఏపీ మంత్రులపై టీడీపీ అధినేత చంద్రబాబు సెటైర్లు వేశారు. తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా వింగ్ ఐ టీడీపీ సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. టీడీపీ మహానాడులో విడుదల చేసిన మేనిఫెస్టో వివరాలను సోషల్ మీడియా లో విస్తృత ప్రచారం కల్పించింది ఐ-టీడీపీ నే అని ప్రశంసించారు. బీసీ ల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తామని, ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని.. అభద్రతకు గపరవుతున్నారని అన్నారు. బీసీలపై దాడులు పెరుగుతున్నాయని, వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరమని అన్నారు.

## ఆధిపత్య పోరు కోసం కాంగ్రెస్‌లో పాదయాత్రలు

**డిండిలో సాగునీటి అద్భుతం చూడలేని భట్టి**

**కేవలం స్వార్థ రాజకీయాలే వారి లక్ష్యం: గుత్తా**



నల్లగొండ,జూన్10 : విపక్ష నాయకులు చేస్తున్న పాదయాత్రలు ఆధిపత్య పోరు కోసం తప్ప ప్రజల కోసం కాదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ పాదయాత్రలు చేసి అలసిపోయారని విమర్శించారు. భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్న డిండి ప్రాంతంలోనే రెండు పంటలకు నీరు ఇచ్చింది కనపడడం లేదా అని నిలదీశారు. నల్లగొండలోని తన నివాసంలో మండలి చైర్మన్ గ్తు సుకేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఎన్నో సాంకేతిక సమస్యలతో నాలుగేళ్లుగా శ్రీశైలం నీటితో నిండుతున్నదని చెప్పారు. టన్నెల్ మరమ్మతులకు గురైతే ఆరు నెలలు ఆగాల్సి వస్తున్నదని, సొరంగం తవ్వకం పనులు ఇంకా 9 కిలోమీటర్లు మిగిలి డిండి ఎత్తిపోతల పథకాల్లోని ప్రాజెక్టులు పూర్తి కావస్తున్నాయని, ప్రభుత్వం ఇప్పటికే రూ.2 వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కాలువలు తవ్వి వదిలిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు తెచ్చిందని చెప్పారు. ఏఎమ్మార్పీ పూర్తిచేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. హైదరాబాద్‌లో మీ ఇంటికి కూడా నీళ్లు వచ్చాయనేది మర్చిపోవద్దని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజశేఖర్ రెడ్డి వ్లలె పంచ, దోతి కట్టడం తప్ప.. భట్టి విక్రమార్కకు మధిర నియోజకవర్గం తప్ప ఏదీ తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో జిల్లాలో జరిగిన అభివృద్ధి తాము చేసిన ప్రగతికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం అభ్యర్థులు ఎవరో తెలియదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కలలు కన్నా ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.

## ఏడాదిలో 51 వేల సార్లు రైల్వే సిగ్నల్ ఫేయిల్ ఘటనలు..అసలు లెక్కలు తెలిస్తే..

భువనేశ్వర్ ,జూన్ 10, (న్యూన్ పల్స్)ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో గతంలో కూడా తరచుగా లోపాలు జరిగాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఒడిశాలోని బాలసోర్ ఘటనతో ఇప్పుడు అనేక అంశాలు ఇప్పుడు తెరమీదకు వస్తున్నాయి. ఆటోమేటిక్ అనే రైల్వే ఇంటర్‌లాకింగ్ సిగ్నల్ సిస్టమ్‌లో పెద్ద ఎత్తున అవాంతరాలు తెరపైకి వస్తున్నాయి. రైల్వేలోని ఇంటిగ్రేటెడ్ కోచింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐసిఎస్ఎం)లో సిగ్నల్ వైఫల్యం గణాంకాలుగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి.ఒడిశా రైలు ప్రమాదం అందరినీ కలచివేసింది. ఫిబ్రవరిలోనే ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో లోపం ఉందని రైల్వే అధికారి ఒకరు హెచ్చరించారు. కలకలం రేపుతున్న రైల్వే అధికారి చేసిన హెచ్చరిక తాజాగా తెరపైకి వచ్చింది. ఈ మేరకు సదరు అధికారి లేఖ రాసి వార్నింగ్ ఇచ్చారు. ప్రాథమిక విచారణలో ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్ లోపమే ప్రమాదానికి కారణమని తేలింది. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో గతంలో కూడా తరచుగా లోపాలు జరిగాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఒడిశాలోని బాలసోర్ ఘటనతో ఇప్పుడు అనేక అంశాలు ఇప్పుడు తెరమీదకు వస్తున్నాయి. ఆటోమేటిక్ అనే రైల్వే ఇంటర్‌లాకింగ్ సిగ్నల్ సిస్టమ్‌లో పెద్ద ఎత్తున అవాంతరాలు తెరపైకి వస్తున్నాయి. రైల్వేలోని ఇంటిగ్రేటెడ్ కోచింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐసిఎస్ఎం)లో సిగ్నల్ వైఫల్యం గణాంకాలుగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. గణాంకాల ప్రకారం, గత సంవత్సరంలో 51 వేల 238 సార్లు సిగ్నల్స్ ఫేయిల్ అయినట్టుగా సమాచారం. దేశంలోని మొత్తం 17 జోన్లలోని రైల్వే సెక్షన్లలో ఏప్రిల్ నెలలోనే 4506 సిగ్నల్స్ ఫెయిల్యూర్ ఘటనలు నమోదయ్యాయి. కొత్తగా నిర్మించిన డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌లో ఏప్రిల్ నెలలో 374 సిగ్నల్స్ విఫలమయ్యాయి. మరోవైపు, లక్నో, మొరాదాబాద్, ఢిల్లీ, అంబాలా, ఫిరోజ్‌పూర్ రైల్వే డివిజన్‌లతో కూడిన ఉత్తర రైల్వేలో గరిష్ఠంగా 1127 సిగ్నల్ వైఫల్యాలు ఉన్నాయి. వీటిలో ఐదు జోన్లను రెడ్ జోన్‌లో ఉంచారు. రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి నెల జోన్ల వారీగా నివేదికను సిద్ధం చేస్తుంది.నివేదిక ప్రకారం, ఒక సంవత్సరంలో దేశవ్యాప్తంగా విఫలమైన సిగ్నల్స్ గణాంకాలను చూస్తే మీరు షాక్ అవుతారు. 2022 మేలో 5016, జూన్‌లో 4754, జూలైలో 5204, ఆగస్టులో 4346, సెప్టెంబర్‌లో 4548, అక్టోబర్‌లో 4340, నవంబర్‌లో 3900, డిసెంబర్‌లో 3925, జనవరి 2023లో 3605, ఫిబ్రవరిలో 3181, ఫిబ్రవరిలో 3914, మార్చిలో 3914 ఫెయిల్యూర్ ఘటనలు ఉన్నాయి. ప్రతి నెలా రైల్వే సిగ్నల్ వైఫల్యం ఘటన తెరపైకి వస్తోంది.

## కోరమండల్ సేవలు అభినందనీయం

కాకినాడ సంకల్ప శుద్ధితో చేసే సేవా కార్యక్రమాలు ఎంతో విలువైనవని ఆ దిశగా కోరమండల్ మహిళా క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని న్యాయవాది శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసి కాలనీలో కోరమాండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ లక్ష్మి మాట్లాడుతూ త్యాగగుణం అన్ని గుణాలలోనూ ఉత్తమమైందని అన్నారు. పరులకు సహాయం చేస్తుంటే మనలో పాజిటివ్ ఫీలింగ్స్ పెరుగుతాయని అన్నారు. క్లబ్బు కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ క్లబ్ అధ్యక్షురాలైన వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రతినెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్నామన్నారు. నిస్సహాయులకు చేయూతనివ్వడానికి తమ మహిళా క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ సృజన, మోహిని కుమారి, అంజుమ్, డాక్టర్ కుమార్ యాదవ్, అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద బాధితులను ఆదుకోవాలి

గూడూరు ఒరిస్సా రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని తిరుపతి మాజీ పార్లమెంటు సభ్యుడు చింతామోహన్ డిమాండ్ చేశారు . శుక్రవారం రైల్వే ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని గూడూరు రైల్వే జంక్షన్ వద్ద తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు .గూడూరు రైల్వే జంక్షన్ వద్ద రైల్వే ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒరిస్సాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సుమారు 1000 మంది ప్రయాణికులు చనిపోతే కేవలం 300 పైబడి మాత్రమే మరణించారని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దారుణమని ఆరోపించారు . రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా వాకాడు మండలంలో దుగరాజపట్నం పోర్టు నిర్మాణం జరగాలని మరియు మనవరంలో ఃఊఇఒకర్మాగారం నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానిక యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంట శ్రీనివాసులు రెడ్డి , భాస్కర్ రెడ్డి , చంద్రశేఖర్ వేమయ్య , తదితరులు పాల్గొన్నారు .

## సోమవారం యథావిధిగా 'స్పందన'

ఏలూరు, జూన్ 10 :ఏలూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని గోదావరి సమావేశ మందిరంలో జూన్ 12వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 'స్పందన' కార్యక్రమం యథావిధిగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని డివిజనల్ కార్యాలయాలు, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం జూన్ 12వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా నిర్వహిస్తామని అన్నారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్కు తప్పనిసరిగా ధరించి సామాజిక దూరం పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# సర్వే ఆధారంగానే గులాబీ టిక్కెట్లు

హైదరాబాద్, జూన్ 10, (న్యూస్ పల్స్) వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ బంధువులకు టిక్కెట్ కోసం ఒత్తిడి చేయవద్దని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకత్వం పార్టీ ఎమ్మెల్యేలను కోరింది. మెరిట్, సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని నాయకత్వం స్పష్టం చేసింది. కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ వయస్సు, ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా తమను రిలీవ్ చేయాలని, వారి స్థానంలో తమ బంధువులను పరిగణనలోకి తీసుకోవాలని పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావును అభ్యర్థించారు. పార్టీ అధిష్టానం తమకు టిక్కెట్లు నిరాకరించిన నేపథ్యంలో మరికొంత మంది తమ బంధువులకే టిక్కెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమకు, తమ బంధువులకు టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. బాన్సువాడ ఎమ్మెల్యే, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో పాటు ఎమ్మెల్సీ, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తమ బంధువులకే టికెట్లు కోరుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కానీ వారి సిఫార్సులు లేదా అభ్యర్థనల ఆధారంగా వారి స్థానంలో లేదా ఇతర నియోజకవర్గాల్లో వారికి టిక్కెట్లు ఇవ్వడానికి విముఖంగా ఉన్నట్లు పార్టీ నాయకత్వం స్పష్టం చేసినట్లు సమాచారం. పోచారం శ్రీనివాస్‌రెడ్డి వయస్సు, ఆరోగ్యం వంటి కారణాలతో ఆయన స్థానంలో బాన్సువాడ నుంచి ఇద్దరు కుమారుల్లో ఒకరికి టిక్కెట్ ఇవ్వాలని కోరగా, సీఎం నిరాకరించారని, అంతర్గత సర్వేలు తనకు అనుకూలంగా ఉన్నాయని మళ్లీ పోటీకి సిద్ధం కావాలని కోరారు. ఇక తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఒక సెగ్మెంట్ నుంచి తన కుమారుడు టి.సాయి కిరణ్ యాదవ్‌కు టికెట్ ఇవ్వాలని కోరినట్లు సమాచారం. సాయి కిరణ్ 2019లో టీఆర్ఎస్ టిక్కెట్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. సర్వే రిపోర్టుల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని, సిఫార్సులు, అభ్యర్థనల ఆధారంగా కాదని పార్టీ అధిష్టానం స్పష్టం చేసినట్లు సమాచారం. సుఖేందర్ రెడ్డి తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డికి నల్గొండ లేదా మునుగోడు అసెంబ్లీ స్థానం నుండి టిక్కెట్లు కోరుతున్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న తనయుడు జోగు ప్రేమేందర్‌కు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు డి.ప్రశాంత్‌రెడ్డికి, జుక్కల్ ఎమ్మెల్యే హన్మత్ షిండే తనయుడు హరీష్ షిండేకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. అయితే ఈ బంధుప్రీతికి బీఆర్ఎస్ నో అంటోందని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

తెరపైకి రిటర్న్ గిఫ్ట్

2018 తెలంగాణ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ వాడిన 'రిటర్న్ గిఫ్ట్' పదం చాలా పాపులర్ అయింది. మరి కొన్ని నెలల్లో మళ్లీ తెలంగాణలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మరో సారి రిటర్న్ గిఫ్ట్ కాన్సెప్ట్ తెరపైకి వచ్చింది. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు తెలంగాణ రాజకీయాల్లో రాజకీయాల్లో వేలు పెడితే కేసీఆర్ మళ్లీ ఆయనకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని భారత రాష్ట్ర సమితి నాయకులు పేర్కొంటున్నారు. 2018 తెలంగాణ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కేసీఆర్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో చంద్రబాబు తెలంగాణలో తెలుగుదేశానికి పట్టున్న ప్రాంతాల్లో ప్రచారం కూడా నిర్వహించారు. దానిపై తెలుగుదేశం అనుకూల మీడియాలో భారీ ఎత్తున కవరేజ్ కూడా వచ్చింది. ఈ వ్యవహారాలన్నీ కేసీఆర్ కి ఆగ్రహం తెప్పించాయి అందుకే ఎన్నికల అనంతరం జరిగిన విజయోత్సవ వేడుకల్లో కేసీఆర్ చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని ప్రకటించారు. దానికి తగ్గట్లుగానే 2019లో ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కేసీఆర్ సహకరించారు. ఇటీవల చంద్రబాబు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాని కలిసి తెలంగాణ ఎన్నికల్లో తాను భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇస్తామని, ఆంధ్రప్రదేశ్ లో కూడా కలిసి పోటీ చేద్దామని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రతిపాదనకు భాజపా అంగీకరిస్తే తెలుగుదేశం, భాజపా మధ్య పొత్తు పొడుస్తుంది. ఇదే నిజమైతే కేసీయార్ మళ్ళీ హర్ట్ అవుతారు. చంద్రబాబుని ఆంధ్రప్రదేశ్ లో మరోసారి ఓడించి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. ఒకవేళ భాజపా తెలంగాణాలో గెలిచినట్లైతే చంద్రబాబు కేసీఆర్ కి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చినట్లవుతుంది. మరి ఎవరు ఎవరికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారో వేచి చూడాల్సిందే !

## గీత బీమా కింద గీత కార్మికులకు రూ.12.50 కోట్లు ఎక్స్ గ్రేషియా విడుదల : మంత్రి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ : గీత వృత్తిలో పనిచేస్తూ ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ప్రభుత్వం రూ.12.50 కోట్ల ఎక్స్ గ్రేషియాను విడుదల చేసింది. ఈ సందర్భంగా నిధుల విడుదల వివరాలను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్‌శనివారం వెల్లడించారు. గౌడ వృత్తిదారుల కోసం కోకాపేటలోని 5 ఎకరాలలో నిర్మిస్తున్న ఆత్మగౌరవ భవన నిర్మాణానికి జరిగే భూమి పూజలో ఎక్స్ గ్రేషియా(ను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సీఎం కేసీఆంఆదేశాల మేరకు ఇకపై గీత కార్మికులకు రైతుబీమా మాదిరిగా గీత కార్మికుల బీమాను అమలు చేస్తున్నామని వెల్లడించారు.ప్రమాదవశాత్తు తాటి, ఈత చెట్లపై నుంచి పడి మరణించినా, శాశ్వత అంగ వైకల్యం చెందిన గీత కార్మికులకు అందించే ఎక్స్‌గ్రేషియాను నేరుగా వారి అకౌంట్లలో వారం రోజుల వ్యవధిలో జమ చేస్తామన్నారు. గీత కార్మికులు వారి ఆధార్ కార్డు, బ్యాంకు వివరాలు, లైసెన్సు వివరాలను, నామిని వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారులకు అందజేయాలని సూచించారు.బాధితులు సమీపంలో ఉన్న ఎక్సైజ్ స్టేషన్‌లో వివరాలు వారం రోజుల వ్యవధిలో అందించాలని కోరారు. బీమా స్కీంను సమర్థవంతంగా అమలు అయ్యేలా విధివిధానాలు త్వరగా పూర్తి చేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్ఫారాజ్ అహ్మద్‌ను మంత్రి ఆదేశించారు .

## అంకితభావంతో విధులను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**
**భూపాల్ పల్లి వైద్య కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలి**
**మారుమూల ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తోడ్పాటు అందించాలిచిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తీసుకుని రావాలి**
**నూతనంగా కేటాయించిన వైద్య ప్రొఫెసర్లతో చర్చించిన జిల్లా కలెక్టర్**

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 10 జిల్లాకు కేటాయించిన వైద్య ప్రొఫెసర్లు అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కొరారు. భూపాల్ పల్లి జిల్లాలోని వైద్య కళాశాలకు కేటాయించిన అసిస్టెంట్ అసోసియేషన్ ప్రొఫెసర్లు కలెక్టర్ శనీవారం కలిసి చర్చించారు. నూతనంగా ఎంపికైన వైద్యులను పరిచయం చేసుకున్న కలెక్టర్ వారి అనుభవం, విద్యార్హత, స్పెషలైజెషన్ , తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా రిమోట్ ఏరియా, బోర్డర్ జిల్లా గా ఉన్నదని ఇక్కడ వసతులు చాలా తక్కువగా ఉంటాయని అయిన మీకు నూతనంగా నిర్మించిన సింగరేణి క్వార్టర్ లో మంచి వసతి ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన విద్యార్థుల కు మంచి నాణ్యమైన వైద్య విద్యను అందించాలని , మీకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వాటిని సాధ్యమైన వరకు పరిష్కారం చేస్తామని తెలిపారు.భూపాల్ పల్లి జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, విద్యార్థులకు మంచి విద్య అందించాలని, మారు మూల ప్రాంతంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని, మన భూపాలపల్లి వైద్య కళాశాల మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా.రాజు దేవుడే, డా.నాగార్జున రెడ్డి, డా.తిరుపతి, ఇతర వైద్యులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా, ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

జయశంకర్ భూపాలపల్లి , జూన్ 10 జిల్లాలో జూన్ 11న నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లను చేసి సజావుగా అభ్యర్థులకు ఇబ్బంది కలుగకుండా నిర్వహించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.శనీవారం మున్సిపల్ సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవంతంగా జూన్ 11న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని, చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 2369 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోని అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి రూమ్ లో ఫ్యాన్లు తిరిగే విధంగా, సరైన బల్లలు, లైటింగ్ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, రూట్ అధికారులు పరీక్షా మెటీరియల్ ను స్ట్రాంగ్ రూం నుండి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, పరీక్ష అనంతరం కలెక్టరేట్ లోని రిసెప్షన్ సెంటర్ లో టి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు. సీటింగ్ అరేంజ్మెంట్స్, రూం వారీగా హాల్ టికెట్స్ వివరాలను అభ్యర్థులకు కనబడే విధంగా ప్రదర్శించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉదయం 8-30 గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి ప్రవేశం కల్పించాలని, 10.15 నిమిషాల తర్వాత అనుమతి ఉండదని, అభ్యర్థుల హాల్ టికెట్లో ఫోటో ముద్రన కాకపోయినా చో , ముద్రణ సరిగా లేకపోయినా అభ్యర్థులు గెజిటెడ్ అధికారి అట్టేస్తేడ్ చేయించి 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒరిజినల్ వ్యాలిడ్ ఫోటో ఐడి కార్డు, హాల్ టికెట్ లు చూపించి పరీక్షా కేంద్రంలోకి వెళ్లే విధంగా చూడాలని, పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదనీ తెలిపారు.అభ్యర్థులు హాల్ టికెట్ లో పేర్కొనబడిన సూచనలు క్షుణ్ణంగా పరిశీలించుకుని కేంద్రానికి హాజరు కావాల్సిందిగా తెలుపనైనది.పరీక్షకు ముందు బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేసీ, టి.ఎస్.పి.ఎస్.సి. నియమ, నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఆర్.డి.ఓ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్స్, చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ్ అధికారులు, కలెక్టరేట్ ఏవో మహేష్ రెవెన్యూశాఖ తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు ఐఎస్ఐఎస్ సభ్యుల్ని అరెస్టు చేసిన గుజరాత్ ఏటీఎస్ పోలీసులు

పోరుబందర్: ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థతో లింకు ఉన్న నలుగురు వ్యక్తుల్ని గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. పోరుబందర్ నుంచి ఆ వ్యక్తులు అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థతో కార్యకలాపాలు జరుపుతున్నట్లు గుర్తించారు. గుజరాత్ డీజీపీ వికాశ్ సాహే దీనిపై మీడియా ప్రకటన చేశారు. ఖొరాసన్ ప్రావిన్సుకు చెందిన నలుగురు ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదుల్ని అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ బృందాలు ఆ ఉగ్రవాదుల్ని అరెస్టు చేసినట్లు చెప్పారు.అరెస్టు అయిన వారిలో సూరత్‌కు చెందిన సుమేరా అనే మహిళ ఉంది. ఐఎస్ మాడ్యూల్‌లో ముగ్గురు సభ్యులు యాక్టివ్‌గా ఉన్నారు. ఐసిస్‌తో టచ్‌లో ఉన్న ఆ వ్యక్తులు ప్రభావానికి లోనైట్లు పోలీసులు తెలిపారు. చాన్నాళ్ల నుంచి ఏటీఎస్ పోలీసులు వారిపై నిఘా పెట్టారు. డీఐజీ దీపన్ భద్రన్, ఎస్పీ సునీల్ జోషిల నాయకత్వంలోని బృందం ఆ మాడ్యూల్ గుట్టు రట్టు చేశారు.




## నూతన గృహప్రవేశం చేసిన ఎమ్మెల్సీ తోట..

మండపేట ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండపేటలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. మండపేట నియోజక వర్గ ప్రజలకు 24 /7 అందుబాటులో ఉండాలన్న ఏకైక సంకల్పంతో ఆయన మండపేట పట్టణంలో సొంత ఇంటిని కొనుగోలు చేశారు. పట్టణంలోని విజయలక్ష్మి నగర్ లో ఉన్న వైఎస్సార్సీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సుధా తిరుమల మెడోస్ అపార్ట్ మెంటులో ఓ ప్లాటును కొనుగోలు చేశారు. శుక్రవారం రాత్రి తోట సతీమణి సూర్యకుమారి, తనయుడు పృథ్వీరాజ్ లు సొంత గృహంలోకి అడుగు పెట్టి పాలు పొంగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హైదరాబాద్ లో వివాహానికి హాజరవ్వడంతో ఆయన భార్య, కుమారుడు కొత్త ఇంటిలోకి ప్రవేశించి పూజలు నిర్వహించారు. తోట మండపేటలోనే మకాం ఉంటున్నారని తెలియడంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. వారంలో ఎక్కువ రోజులు మండపేటలో గడుపుతున్నప్పటికీ పార్టీ కేడర్ లో కొంత మేర స్థానికంగా లేరన్న నిరుత్సాహం కనిపించేది. తోట త్రిమూర్తులు స్థానికంగా సొంత ఇల్లు ఏర్పాటు చేసుకుని ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియడంతో వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పోలీసు కానిస్టేబుల్ వినోద్ ఉరివేసుకొని ఆత్మహత్య

రంగారెడ్డి రంగారెడ్డి జిల్లా యాచారం మండలం గడ్డం మల్లయ్య గూడా కు చెందిన కానిస్టేబుల్ వినోద్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో తన స్వగ్రామం లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయన ప్రస్తుతం మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు

# తెలంగాణ దృష్టి అంతా ఖమ్మం సభపైనే



**సభ సక్సెస్ తో రాజకీయ సమీకరణలు మారే అవకాశం**
**సభ ఫెయిల్ కావాలని కొందరు కోరుకుంటున్నారు**
**కార్యకర్తల దమ్మేందో చూపే టైమొచ్చింది**
**కేసీఆర్ గుండెల్లో డప్పులు మోగేలా సభను సక్సెస్ చేయండి**
**ఖమ్మంలో బీజేపీ లేదనే వాళ్లకు కనువిప్పు కలిగించండి**
**ఖమ్మం జిల్లా కాషాయ ఖిల్లా అని నిరూపించండి**
**అభినవ పటేల్ ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి**
**బీజేపీ కార్యకర్తలకు బండి సంజయ్ కుమార్ పిలుపు**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలింగ్ బూత్ సభ్యులతో టెలికాన్ఫరెన్స్**
**బహిరంగ సభ సక్సెస్ కోసం కార్యకర్తలకు దిశానిర్దేశం“**

'ఖమ్మంలో బీజేపీ ఎక్కడుంది? అక్కడ లక్ష మందితో బహిరంగ సభను నిర్వహించే సత్తా ఖమ్మం బీజేపీ నాయకులకు ఉందా? ఖమ్మం బీజేపీ నాయకులకు సభ నిర్వహించడమే చేతకాదు” అనే దుష్ప్రచారం జరుగుతోంది. మీ తరపున నేను సవాల్ ను స్వీకరించిన. ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించే టైమొచ్చింది. దుష్ప్రచారం చేస్తున్న నేతలకు కనువిప్పు కలిగేలా కనీవినీ ఎరగని రీతిలో బహిరంగ సభను సక్సెస్ చేద్దాం. అందుకోసం మీరంతా కసితో పనిచేయండి”అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీ కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ రోజు ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలింగ్ బూత్ కమిటీల సభ్యులు, ఆపై స్థాయి నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొన్న ఈ కాన్ఫరెన్స్ లో బండి సంజయ్ మాట్లాడుతూ ఈనెల 15న ఖమ్మంలో లక్ష మందితో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఈనెల 15న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నారు. ఇది ఖమ్మం జిల్లా కార్యకర్తలకు మంచి అవకాశం. సభకు 5 రోజులే సమయముంది. ప్రతి ఒక్కరూ సీరియస్ గా కష్టపడి కసితో పనిచేయాలి. ఖమ్మం జిల్లాలో అసలు బీజేపీయే లేదని పెద్ద ఎత్తున దుష్ప్రచారం జరుగుతోంది. ఆ జిల్లా నేతలకు బహిరంగ సభ నిర్వహించడం చేతకాదని చాలా మంది సవాల్ విసురుతున్నారు. మీ తరపున నేను సవాల్ ను స్వీకరించిన. ఇది మనందరికీ ప్రతిష్టాత్మకమైన అంశం. హేళన చేస్తున్న వాళ్లకు గుణపాఠం చెప్పేలా, కనువిప్పు కలిగేలా బహిరంగ సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలి. అందులో భాగంగా పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి సభను సక్సెస్ చేయాలి. బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్న నేతలందరికీ కనువిప్పు కావాలి. సభ సక్సెస్ తో ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించాలి. ఖమ్మంలో కాషాయ కార్యకర్తలంతా గల్లా ఎగరేసేలా సభను సక్సెస్ చేయాలి. అభినవ సర్దార్ వల్లభాయి పటేల్ అమిత్ షా ఖమ్మం కార్యకర్తలకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి. తెలంగాణలోని రాజకీయ విశ్లేషకులు, మీడియా అంతా ఖమ్మంలో నిర్వహించబోయే బీజేపీ బహిరంగ సభపై దృష్టిని కేంద్రీకరించారు. ఖమ్మంలో సభ సక్సెస్ కాదు.. ఎట్లా సభ నిర్వహిస్తారో చూద్దామని కొంతమంది అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం బీజేపీ కార్యకర్తలంతా మరింత కసితో పనిచేయాలి. కేసీఆర్ కు, కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేలా సభను సక్సెస్ చేయాలి. తెలంగాణలో చరిత్ర స్రుష్టించాలి. ఈ బహిరంగ సభ సక్సెస్ తో కేసీఆర్ గుండెల్లో డప్పులు మోగాలి. ఖమ్మం కార్యకర్తలంతా బరిగీసి కొట్లాడతారనే సంకేతాలు ఇచ్చే విధంగా బహిరంగ సభను విజయవంతం చేయాలి. ఖమ్మంలో బీజేపీ సభ సక్సెస్ అవుతుందా? లేదా? అనే ఉత్కంఠతో చాలామంది ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే తెలంగాణలో బీజేపీ నిర్వహించిన సభలన్నీ సక్సెస్ అయ్యాయి. ఇప్పుడు అందరి దృష్టి ఖమ్మంపై నెలకొంది. కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి, కసితో పనిచేసి సభను సక్సెస్ చేయండి. అందులో భాగంగా మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలి. ఇంటింటికీ తిరిగి బొట్టు పెట్టి సభకు రావాలని ఆహ్వానించండి. ప్రజా, కుల సంఘాలను, వ్యాపారులను సభకు ఆహ్వానించండి. “నేను ఖమ్మం సభకు పోతున్నా... మీరూ వస్తున్నారా?” అంటూ విస్తృత ప్రచారం నిర్వహించండి.కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఖమ్మం రావడం జిల్లా నాయకులు, కార్యకర్తలకు అందివచ్చిన మంచి అవకాశం. దీనిని సద్వినియోగం చేసుకోండి. ఖమ్మంలో బహిరంగ సభను సక్సెస్ చేస్తే తెలంగాణలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. నిన్న నేను ఖమ్మం వచ్చిన. సభ ఏర్పాట్లపై నిర్వహించిన ప్రిపరేటరీ మీటింగ్ లో కార్యకర్తల జోష్ చూసిన. సభ సక్సెస్ అవుతుందనే నమ్మకం, భరోసా కలిగింది. అదే ఉత్సాహంతో సమిష్టిగా పనిచేసి సభను సక్సెస్ చేయాలని కోరుతున్నా నని అన్నారు.

## గిరిజనులకు అందని రేషన్ బియ్యం

అనకాపల్లి గిరిజనులకు ఇవ్వవలసిన రేషన్ బియ్యంపై స్పందనలో వచ్చిన పిర్యాదుకు స్పందించి తక్షణమే వారికి రేషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసారు. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ డిపో నెంబర్ 24 లో 236 మందికి 3,500 కేజీలు బియ్యాన్ని ఇవ్వాలని. గత రెండు నెలల నుంచి బియ్యం ,236, మందికిఇవ్వని , ఫలితంగా. వివిధ పత్రికలో వచ్చిన వార్తలకు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో మార్చి ఏప్రిల్ నెలలో గిరిజనులకు ఇవ్వాల్సిన బియ్యం సేల్స్ మెన్ ఇవ్వకుండా నిర్లక్ష్యానికి నిరసనగా గిరిజన సంఘం పోరాట ఫలితంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో రొచ్చపొనుకు. తాటిపర్తి, జోగంపేట, నేరేడు బంధ. బంగారు బందరు. కడగడ్డ గిరిజనులకు బియ్యం పంపిణీ చేయడం జరిగింది. గిరిజనులు చాలా ఆనందంతో జిల్లా కలెక్టర్ ,కి మరియు డీఎస్ఓ ,కి ,సివిల్ సప్లై డిటి ,కి ప్రత్యేకంగా చేతులు జోడించి నమస్కరించడం జరిగింది. సిగ్నల్ సమస్యను లేకుండా బియ్యం ఇవ్వాలని అధికారులను కోరారు. వేడుకోవడం జరిగింది.

## గ్రీన్ ఎనర్జీవైపు అడుగేద్దాం

**జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపు**

విజయనగరం ప్రతీఒక్కరూ పర్యావరణ హిత గ్రీన్ ఎనర్జీవైపు అడుగులు వేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు అందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. గో ఎలక్ట్రిక్..... గో గ్రీన్ నినాదంతో జిల్లా పరిషత్ ఆవరణలో నెడ్క్యాప్ ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల ప్రదర్శన, అవగాహనా కార్యక్రమాన్ని ఆయన ఈ రోజు ప్రారంభించారు. ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు, ఆటోలను, కార్లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. వాహనాలను స్వయంగా నడిపి చూశారు. ఈ ప్రదర్శన గురించి, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాల్సిన ఆవశ్యకతను, నెడ్క్యాప్ జిల్లా నిర్వాహకులు ఎం.వి.కె.రాజు వివరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరూ తప్పనిసరిగా విద్యుత్ వాహనాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రోలు, డీజిల్ లాంటి సాంప్రదాయ ఇంధనాలవల్ల కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతోందని, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా దేశంలో గ్రీన్ ఎనర్జీ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగానే ఇటీవల రాష్ట్రంలో కూడా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని పెంచే చర్యలను మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించారని, ఈ అంశంలో కూడా మన రాష్ట్రం ఎంతో ముందుందని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే, ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దీనికోసం జిల్లా పరిషత్ ఆవరణలో ఒక ఛార్జింగ్ స్టేషన్ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నెడ్క్యాప్ డైరెక్టర్ పద్మావతి, జెడ్పిటిసి గార తవుడు, జెడ్పి సిఇఓ ఎం.అశోక్కుమార్, డిప్యుటీ సిఇఓ కె.రాజ్కుమార్, జెడ్పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనంలోకి జనసేనాని...



కాకినాడ, జూన్ 10,జనసేనాని జూన్ 14 నుంచి జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించుకున్నారు. అది ఆయన ప్రస్తుతం కేవలం కొన్ని నియోజకవర్గాల్లోనే పర్యటిస్తున్నారు దానికి కారణం, జనసేన బలం బలగం అంతా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనే ఉంది. అందుకే అక్కడే ఉన్న సామాజిక వర్గాల మద్దతు కోసం అయా జిల్లాల్లో పర్యటనలకు ఎంచుకోవడం, ఒక కారణమైతే , 2019లో పోటీచేసిన జనసేన పార్టీకి అత్యధిక ఓట్లు కూడా గుంటూరు నుంచి విశాఖపట్నం మధ్య ఉన్న ఈ ప్రాంతంలోనే వచ్చాయి. అందుకే ఈ నియోజకవర్గాలను ఎంచుకోవడమనేది రెండో కారణం. ఈ పర్యటనలో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో రెండ్రోజులు యాత్ర కొనసాగిస్తూ వృత్తిదారులు, రైతులు, కర్షకులు, కూలీలు, ఇలా వివిధ వర్గాల వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని కలిసేలా ప్రణాళిక రచించడం, అక్కడ జనసేనకు మద్దతు కూడగట్టటం కోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయడం తెలివైన ఎత్తుగడే అని చెప్పాలి.'ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా', 'వైఎస్ఆర్‌సీపీ విముక్త పాలనే లక్ష్యం' గా జనసేన పోరాటం చేస్తుందని, పొత్తులపై తన వైఖరిని, రాబోయే కాలంలో తన రాజకీయ లక్ష్యాన్ని వివరిస్తూ కార్యకర్తలను మానసికంగా ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేస్తున్నారు జనసేనాని. ఇదే విషయమై ఇప్పుడు ఆయన ప్రజలనూ ఒప్పించేలా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా జనసేన సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తలపెట్టిన వారాహి యాత్ర జనసేనానికి అగ్నిపరీక్ష. జనసేన గెలిస్తే ప్రజలకేంచేస్తుంది, జనసేన అంటున్న కామన్ మినిమమ్ ప్రోగ్రాంతో రాష్ట్రానికి జరిగే మేలేంటి? అన్ని వర్గాలు మెచ్చేలా సామాజిక న్యాయం ఎలా చేస్తారు అన్న అంశాలపై ఈ యాత్రలో స్పష్టత ఇవ్వాల్సిన అంశాలు. ఈ అంశాలే

**ప్రతి నియోజకవర్గంలో రెండు రోజులు**

యాత్ర విజయానికి కీలకం, జనసేన కూడా తన బలమేంటో గుర్తించి, తనకు పట్టున్న ప్రాంతంపైనే దృష్టి పెట్టడం ఆ పార్టీకి శుభ పరిణామమే. కానీ సున్నితమైన సామాజిక వర్గ సమీకరణాల అంశంలో జోక్యం చేసుకోవడం అంత సులభం కాదు. కాబట్టి ఐక్యత సాధించడానికి జనసేనాని పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు రాకపోతే, యాత్ర లక్ష్యం దారితప్పి గమ్యం చేరడం కష్టంగా మారొచ్చు. ఇక్కడ కేవలం మాట్లాడితే సరిపోదు. వారి మధ్య సఖ్యత తీసుకురావడానికి భరోసా ఇవ్వాలి. తమ పార్టీ అందరితో కలిసి ఉంటుందనే సామాజిక భావనను వారిలో పెంపొందించాలి. ఆయా వర్గాలకు తను ఏ విధంగా న్యాయం చేస్తారో వివరించాలి. ప్రభుత్వ వ్యతిరేకతపై విమర్శలు సంధించటానికి, అధికార వైఎస్ఆర్‌సీపీని తిట్టడానికే అయితే ఈ వారాహి యాత్ర వల్ల ఏ ఉపయోగమూ ఉండదు. ప్రజలను కష్టాల నుండి గట్టెక్కించడానికి జనసేన దగ్గర ఎలాంటి ప్రణాళికలున్నాయి? వాటిని ఎలా అమలు చేస్తారనేదే ఈ యాత్ర లక్ష్యం కావాలి. జనసేన చెప్పుకుంటున్నట్టుగా ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం ఈ మూడు నినాదాలను ఎలా జోడిస్తారు? ఎలా ఈ మూడు లక్ష్యాలను సమతుల్యంలో నెరవేరుస్తారో పవన్ తన యాత్రలో ప్రజలకు వివరించాలి. టీడీపీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోని సైతం మార్చగల శక్తి సామర్థ్యాలు తమ పొత్తుకు ఉంటుందని జనసేనాని ప్రజల్లో నమ్మకం కలిగించాలి. గజమాలలు, అధికార పక్షాన్ని, మంత్రులను లేదా ఆ పార్టీలో ఉన్న కీలక నేతలపైన వ్యక్తిగత విమర్శలు, చౌకబారు వ్యంగ్యాస్త్రాలు సంధించకుండా సమయం వృథా చేయకుండా సమయాన్ని స్థానిక సమస్యలు రాష్ట్ర సమస్యలపై, అధికార పార్టీ వైఫల్యాలపై మాట్లాడుతూ వాటికి పరిష్కారాలను సూచిస్తే మంచిది. అలాగే స్థానిక సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపుతామో అక్కడే వివరించాలి. దీనికోసం పవన్ కల్యాణ్ బృందం స్థానిక సమస్యలపై లోతుగా పరిశోధన చేసి సరైన పరిష్కారాలతో రోజువారీ నివేదికలు అందిస్తూ ఓటర్ల మనసు గెలుచుకోగలిగితే యాత్ర లక్ష్యం నెరవేరి 'వారాహి' విజయవంతం అవుతుంది. ఈ యాత్ర ద్వారా పవన్ కార్యకర్తలతో అనుబంధం పెంచుకోవాలి. తాను అందరివాడినని పవన్ ఈ యాత్ర ద్వారా తెలియజేయాలి. తాను తాత్కాలిక రాజకీయ నాయకుడిని కాదనే గట్టి సందేశాన్ని పవన్ ఈసారి అందిస్తారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జనహితం కోసం జనసేన ఏం చేస్తుందో చాటి చెప్పాలి. ఈ యాత్ర జనహితార్థం జరిగితేనే 'జనసేనాని యాత్రకు జనం వస్తారు కానీ, ఓట్లుపడవు' అనే ముద్ర చెరిగిపోతుంది. అప్పుడే జనసేన కల నిజమవుతుంది ...ఈ యాత్ర జనహిత యాత్రగా మారుతుంది.

# ఏపీలో కాపు కాక

రాజమండ్రి, జూన్ 10, ఏపీలో 'కాపు' కేంద్రంగా వాడీవేడీ రాజకీయం మొదలైంది. ఈ నెల 14 నుంచి పవన్ కల్యాణ్ వారాహి యాత్ర మొదలు కానుంది. ఈ సమయంలో ముద్రగడ పద్మనాభంను తెరపైకి తెస్తోంది వైసీపీ. జనసేన రాజకీయాలకు వైసీపీ విరుగుడు మంత్రంగా ప్లాన్ చేస్తోంది. ఇదే తాజా ఏపీ రాజకీయ ముఖచిత్రం. ఎత్తుకు పైఎత్తులు వేయడం రాజకీయాల్లో సహజమైనా.. ప్రధాన పార్టీలు మాత్రం.. వాటికి ఇంకాస్త పదును పెడుతున్నాయి. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. ఏపీలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఈ నెల 14 నుంచి పవన్ కల్యాణ్ వారాహి యాత్ర మొదలు కానుంది. ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఆయన యాత్ర ప్రారంభిస్తున్నారు.అయితే పవన్ కల్యాణ్ యాత్రకు విరుగుడు మంత్రం వేయాలని వైసీపీ అనుకుందో ఏమో.. సడెన్‌గా మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం తెరపైకి వచ్చారు. ముద్రగడతో వైసీపీ నేతలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పవన్ యాత్రకు కేవలం ఐదురోజుల ముందు అల్పాహార విందు పేరుతో.. వైసీపీ నేతలు ముద్రగడతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సంచలన రాజకీయ సెగలకు వేదిక కిర్లంపూడి. గతంలో కూడా ముద్రగడ పద్మనాభం అనేక మంది రాజకీయ ప్రముఖులతో సమావేశం అయ్యారు. కానీ.. వైసీపీ నేతలతో తాజా భేటీకి బలమైన గ్రౌండ్ వర్క్ ఉందన్నది విశ్లేషకుల మాట.పవన్ కల్యాణ్ వారాహి యాత్ర సాగే నియోజకవర్గాలు ఎక్కువగా కాపు సామాజికవర్గం ప్రభావం ఉన్నవే. ప్రత్తిపాడు నియోజకవర్గంలో మొదలై పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, ముమ్మిడివరం, అమలాపురం, పి గన్నవరం, రాజోలు నుంచి పశ్చిమగోదావరి జిల్లాలోకి ప్రవేశిస్తుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో పాలకొల్లు, నర్సాపురం, భీమవరం యాత్ర సాగుతుంది. ఒక్క రాజోలు మినహా మిగతా నియోజకవర్గాలన్నీ గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఖాతాలో పడ్డవే. రాజోలులో జనసేన నుంచి గెలిచిన రాపాక వర ప్రసాద్ సైతం తర్వాత అధికారపార్టీకి జైకొట్టారు.పైగా జనసేనకు సానుకూలంగా ఉన్న నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ పాదయాత్ర చేస్తే ప్లస్ అవుతుందనేది ఆ పార్టీ వాదన. దీంతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర ప్రభావం తగ్గించే పనిలో వైసీపీ ఉన్నట్టు చర్చ జరుగుతోంది. ముద్రగడ పద్మనాభంతో వైసీపీ నేతల భేటీని ఆ కోణంలోనే చూస్తున్నారు. ఒకే ఒక్క నియోజకవర్గం.. పిఠాపురం. కాపు ఓటర్లు ఎక్కువగా ఉన్న సెగ్మెంట్. గత ఎన్నికల్లో భీమవరం, గాజువాకలు అటెన్షన్ క్రియేట్ చేస్తే.. ఇప్పుడు పిఠాపురం చర్చలకు సెంటర్ పాయింట్‌గా మారుతోంది.వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయొచ్చనే టాక్ నడుస్తోంది. ఇదే పిఠాపురంలో వైసీపీ నుంచి ముద్రగడ పద్మనాభం బరిలో ఉంటారని కూడా ప్రచారం జరుగుతోంది. దీంతో కిర్లంపూడిలో ముద్రగడతో వైసీపీ నేతల అల్పాహార విందు పిఠాపురాన్ని కూడా కీలకంగా మార్చేసింది. ఇక్కడ ఇంకో పాయింట్ కూడా ఉంది. ప్రస్తుతం వైసీపీ కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీత సైతం వచ్చే ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నారు.

# నెల్లూరులో అనిల్ వర్సెస్ రూప్



నెల్లూరు, జూన్ 10, నెల్లూరు సిటీ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ కి పోటీగా మరో వర్గం అక్కడ పూర్తి స్థాయిలో చక్రం తిప్పుతోంది. ఆ మధ్య సీఎం జగన్ దగ్గర పంచాయితీ జరిగినా వ్యవహారం సద్దుమణగలేదు. ఇప్పుడు నెల్లూరు సిటీ వైసీపీలో రెండో పవర్ సెంటర్ రెడీ అయింది. ఎమ్మెల్యే అనిల్ ఆఫీస్ పేరు రాజన్న భవన్ అయితే, రెండో పవర్ సెంటర్ పేరు జగనన్న భవన్. అనిల్ వ్యతిరేక వర్గమంతా ఇక్కడకు చేరుకుంది. రూప్ కుమార్ యాదవ్ ఆఫీస్ గా జగనన్న భవన్, నెల్లూరు వైసీపీలో సరికొత్త రాజకీయ వేదికగా మారుతోంది. నెల్లూరు నగరంలో సిటీ ఎమ్మెల్యే అనిల్ ఆఫీస్ రాజన్న భవన్ కి పోటీగా జగనన్న భవన్ ప్రారంభమైంది. రాష్ట్రంలో ఇదే మొట్టమొదటి జగనన్న భవన్ అని, ఈ భవనం ప్రారంభోత్సవం సంతోషంగా ఉందని అన్నారు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్. ఇటీవల అనిల్ తో వచ్చిన విభేదాలతో రూప్ కుమార్ టాక్ ఆఫ్ ది సిటీగా మారారు. ఆమధ్య సీఎం జగన్ సయోధ్య చేసినా అనిల్, రూప్ కుమార్ తాము కలిసేదే లేదని చెప్పారు. ఇప్పుడు అనిల్ ఆఫీస్ కి పోటీగా.. రూప్ కుమార్ కొత్త ఆఫీస్ ప్రారంభించారు. ఈ ఆఫీస్ కి అనిల్ వ్యతిరేక వర్గం హాజరైంది. నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ సహా ఇతర నాయకులు రూప్ కుమార్ వెంట నడిచారు. ఇకపై నెల్లూరు సిటీలో ఇది మరో కొత్త పవర్ సెంటర్ గా మారబోతోంది. అనిల్, రూప్ కుమార్ మధ్య చాన్నాళ్లు పరోక్ష యుద్ధం జరిగింది. ఇటీవల ఇద్దరూ బయటపడ్డారు. నీ గుట్టు మట్లు నాకు తెలుసు అంటే, నీ జాతకం నా దగ్గర ఉందంటూ హెచ్చరికలు కూడా జారీ చేసుకున్నారు. అయితే ఇద్దరూ అక్కడితో ఆగిపోయారు. ఎవరు నోరు తెరిచినా అంతిమంగా పార్టీకి నష్టం కాబట్టి, పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని సర్ది చెప్పినట్టు తెలుస్తోంది. అయితే నెల్లూరు సిటీలో అనిల్ కి టికెట్ దక్కనీయకుండా రూప్ కుమార్ పావులు కదుపుతున్నారు. వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, జగన్ తొలి కేబినెట్ లోనే మంత్రి అయిన అనిల్ కుమార్ యాదవ్ కి ఇది నిజంగా పరీక్షా సమయమే అని చెప్పాలి. సొంత ఊరిలోనే అందులోనూ సొంత కుటుంబంనుంచే ఆయనకు శత్రువులు బయలుదేరారు. దీంతో అనిల్ కి రాజకీయ ఉక్కపోత మొదలైంది. రూప్ కుమార్ కి సిటీలో మంచి పట్టు ఉంది. ఆయన నేరుగా ఎమ్మెల్యే టికెట్ ఆశించకపోయినా.. అనిల్ కి రాకుండా చేస్తే సగం విజయం సాధించినట్టే అనుకుంటున్నారు. అందుకే ఆయనకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. పార్టీపట్ల విధేయత ప్రదర్శిస్తూనే అనిల్ కి వ్యతిరేకంగా రాజకీయం చేస్తున్నారు. నెల్లూరులో అనిల్ ని ఒంటరి చేయాలనే ప్రయత్నాలు మాత్రం జోరుగా సాగుతున్నాయి. మంత్రి కాకాణితో అనిల్ కి పంచాయితీ ఉంది, అటు ఎంపీ ఆదాలతో కూడా అనిల్ కి సఖ్యత లేదని అంటారు. అయితే అప్పుడప్పుడు వారిద్దరూ కలవడంతో ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పడినట్టే చెప్పుకోవాలి. కానీ సొంత నియోజకవర్గంలోనే ఇప్పుడు అనిల్ వ్యతిరేక వర్గం ఆఫీస్ కూడా ప్రారంభించి పని మొదలు పెట్టిందంటే పరిస్థితి ఎంత సీరియస్ గా ఉందో అర్థం చేసుకోవచ్చు. రెండు వర్గాలు కలసిపోతేనే నెల్లూరులో వైసీపీ బలంగా ఉంటుంది.

# టీడీపీకి సన్ స్ట్రోక్....

విజయవాడ, జూన్ 10, వారాల వ్యవధిలోనే టీడీపీకి రెండోసారి సన్ స్ట్రోక్ తగిలింది. మొన్నటికి మొన్న కోడెల శివప్రసాద్ కుమారుడు షాక్ ఇస్తే.. ఇప్పుడు బొజ్జల తనయుడు సైకిల్‌ను షేక్ చేశారు. దీంతో టీడీపీ తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి వచ్చింది. తిరుపతి జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు పార్టీ చేరుతున్నట్టు చాలా రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. చివరకు డేట్ ఫిక్స్ అయింది. గురువారం సాయంత్రం చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరేందుకు ప్లాన్ చేసుకున్నారు. నాయుడు అనుచరులు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. చలో అమరావతి అంటూ హోర్డింగ్స్, కార్లు హంగామా మామూలుగా లేదు. శ్రీకాళహస్తి నుంచి బయల్దేరడమే ఆలస్యం అనుకున్నారంతా కానీ టీడీపీ నుంచి నాయుడికి ఫోన్ వెళ్లింది. ఇవాళ జాయినింగ్ వీలుపడదని తర్వాత డేట్ చేప్తామన్నారు. కట్ చేస్తే టీడీపీ లీడర్, బొజ్జల తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి విడుదల చేసిన వాయిస్ మెసేజ్ కాక రేపింది. నాయుడి సైకిల్ ఎక్కుదామన్న ఉత్సాహానికి గాలి తీసింది. దీంతో చంద్రబాబు తన ప్లాన్ మార్చేశారు. 14వ తేదీని ఇద్దరూ కుప్పం రావాలని ఆదేశించారు. ఎస్సీవీ నాయుడి జాయినింగ్ గురించి తనకు తెలియదని... పార్టీ లీడర్లు కేడర్ ఎవరూ వెళ్లాల్సిన అవసరం లేదని శ్రీకాళహస్తి టీడీపీ ఇన్‌చార్జ్‌గా సుధీర్ రెడ్డి కేడర్ సందేశం పంపించారు. అది అలా వైరల్ అవుతూ టీడీపీ అధినాయకత్వానికి చేరింది. దీంతో ప్లాన్‌లో మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చింది. ముందు బొజ్జల సుధీర్ రెడ్డితో మాట్లాడి పరిస్థితి చక్కదిద్దిన తర్వాత జాయినింగ్స్ పెట్టుకుంటే మంచిదని టీడీపీ భావిస్తోంది. ఇప్పటికే సత్తెనపల్లి ఇన్‌ఛార్జ్‌గా కన్నాను నియమించడంతో కోడెల శివప్రసాద్ కుమారుడు కోడెల శివరామ్ ఆగ్రహంతో ఉన్నారు. తనకు చంద్రబాబు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని బహిరంగంగానే స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతో టీడీపీ హైకమాండ్ దిద్దుబాటు చర్యలకు దిగింది.

# దూకుడు పెంచిన బీజేపీ

విజయవాడ, జూన్ 10, ఇంకో ఆరు నెలల్లో తెలంగాణ ఎన్నికలు.. ఆ తర్వాత ఆరు నెలల్లో ఏపీ ఎన్నికలు.. సో.. సమయం లేదు మిత్రమా అంటోంది బీజేపీ. తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర బీజేపీ నేతలు వరుస షెడ్యూల్స్ ఫిక్స్ చేసుకుని రాజకీయ వేడిపుట్టిస్తున్నారు. ఏపీలో 18 గంటల్లోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించబోతోంది బీజేపీ. ఈ నెల 10న శ్రీకాళహస్తికి వస్తున్నారు. ఆ తర్వాత రోజే.. అంటే 11న విశాఖకి అమిత్ షా రాబోతున్నారు. ఇక ఈ నెల 15న ఖమ్మం జిల్లాలో అమిత్ షా పర్యటించబోతుండగా.. 25న నాగర్‌కర్నూల్‌లో ల్యాండ్ కాబోతున్నారు నడ్డా. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వాతావరణం తీసుకొస్తున్నారు.నడ్డా పర్యటన నేపథ్యంలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఇప్పటికే కాషాయమయం అయింది. శ్రీకాళహస్తి ముఖద్వారం నుంచి, రామ సేతు వంతెన, నాలుగుమాఢ వీధులు, పెళ్లి మండపం, బేరి వారి మండపం వరకు కాషాయ జెండాలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తితో పాటు విశాఖ సభలను గ్రాండ్ సక్సెస్ చేసేందుకుపార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో.. బీజేపీ నేతలు స్పీడ్ పెంచారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్నారు. ఇటు తెలుగు రాష్ట్రాలపైనా స్పెషల్ ఫోకస్ పెట్టింది బీజేపీ. అటు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా.. కేంద్ర మంత్రి అమిత్‌షా వరుస పర్యటనలు కాకరేపుతున్నాయి.

## బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ ను సమస్యల వలయంగా మార్చేసిన వైసిపి : జనసేనరాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు

విజయనగరం జనసేన నాయకులతో కలిసి బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ ని సందర్శించిన పార్టీ కార్యదర్శి బాబు పాలూరు కాంప్లెక్స్ ఇంచార్జి తో మాట్లాడారు. బొబ్బిలి లో నిత్యం 5 వేలు పై చిలుకు ప్రజలు ప్రయాణం చేస్తూ ఉంటారు, పేదవాడి విమానం ఈ ఆర్టీసీ బస్సు కదా, అటువంటిది కనీస మౌలిక వసతులు లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. అలాగే ప్రయాణికులు కూర్చోడానికి కుర్చీలు కూడా లేవని, అస్సలు ఆర్టీసీ కాంప్లెక్స్ లో కరెంటు లేకపోవడం ఏంటని కనీసం సోలార్ పెట్టి ఒక రెండు, మూడు లైట్స్ అయినా రాత్రి పూట వెలిగించి ప్రయాణికులకు వెలుగును ప్రసాదించండని, కూర్చోవడానికి విరిగెపోయిన కుర్చీలు, కాంప్లెక్స్ మొత్తానికి కేవలం 4 ఫ్యాన్స్ ఏంటని, త్రాగు నీరు సదుపాయం లేకపోవడమేంటని, టాయిలెట్స్ లేక మహిళలు నానా అవస్థలు పడుతున్నారని, ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ని మూసేసి ప్రయివేట్ టాయిలెట్స్ ఉపయోగించమని చెప్తున్నారని, అవి కూడా కనీసం పరిశుభ్రతగా ఉండాలి కదా అని దుమ్మెత్తారు, కాంప్లెక్స్ ఆవరణం మొత్తం అపరిశుభ్రతగా ఉందని ఇలా అయితే ప్రయాణికులు ఎదో ఒక రోగం బారిన పడకుండా ఎలా ఉంటారని, విజయనగరం జిల్లాలో 2వ అతిపెద్ద నగరమైన బొబ్బిలిలో కాంప్లెక్స్ దుస్థితి ఏంటని నిలదీశారు. కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న మొత్తం 38 షాప్స్ ఉన్నాయి వాటి నుండి నెలకి 5లక్షలు పైనే ఆదాయం వస్తుంది. మరి ఇదంతా ఎక్కడికి పోతుందని, ఆ డబ్బులతో ఆర్టీసీ కాంప్లెక్స్ ని పరిశుభ్రంగా మరియు ప్రయాణికులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించొచ్చు అని తెలియజేసి దీనిపై ఒక వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షులు గంగాధర్ సంచాన, జనసేనపార్టీ వీర మహిళలు బంటుపల్లి దివ్య , రమ్య , నాయకులు పల్లెం రాజా, బెవర గణేష్, మహంతి ధనంజయ్, సత్యనారాయణ,చీమల సతీష్, వెంకటరమణ , గేదెల శివ, చందక రామకృష్ణ, పోతల శివశంకర్, శంకర్, కిరణ్, తీగల నరేష్, సంతోష్, రాజు, మోహన్, అలాగే రాంభద్రపురం, తెర్లాం, కోమటిపల్లి, అలజంగి, అప్పయ్యపేట, గ్రామాల జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# గుడ్లు తినడం మానేశారా? ఈ మార్పులు గమనించండి



తక్కువ ధరలో అందుబాటులో ఉండే ఆహారాల్లో గుడ్లు మొదటి స్థానంలో ఉంటాయి. సెలీనియం, విటమిన్ ఆ, ః6, ః12 మరియు జింక్, ఇనుము, జింక్ వంటి ఖనిజాలతో సహా గుడ్లు ప్రోటీన్ మరియు పోషకాల మూలం. గుడ్లలో ప్రోటీన్లు మరియు విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడానికి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాల స్టోర్ హౌస్ లుగా పని చేస్తాయి. కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండటంతో పాటు, గుడ్లు రక్తంలో ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం, గుడ్డులో తక్కుల కేలరీలు, ఎక్కువ శక్తిని ఇస్తాయి. బరువు తగ్గడంలోనూ గుడ్డు ఎంతో చక్కగా పని చేస్తుంది. గుడ్ల వినియోగం అనేక ఆరోగ్య ప్రయోజనాలతో ముడిపడి ఉంటుంది. వాటిని ప్రోటీన్ మరియు ఇతర పోషకాలకు అనుకూలమైన మూలంగా మారుస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలపై గుడ్డు అధికంగా ఉండే ఆహారం యొక్క ప్రభావం మరియు టైప్ 2 మధుమేహంతో వాటి సంబంధం గురించి ఆందోళనలు నెలకొన్నాయి. గుడ్లు తినడం పూర్తిగా మానేస్తే ఏంజరుగుతుంది?: గుడ్లు లేకపోవడం మన శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకునే ముందు, గుడ్ల వినియోగం మీ ఆరోగ్యంపై ప్రతిబింబించే అన్ని తప్పుడు మార్గాలను చూద్దాం. కొలెస్ట్రాల్ స్థాయిలు: 50 గ్రాముల బరువున్న ఒక పెద్ద గుడ్డులో 186 ఎణ కొలెస్ట్రాల్ ఉంటుంది. రోజు వారీ సిఫార్సు చేసిన మొత్తంలో ఇది 62 శాతం. ప్రజలు రోజుకు మూడు లేదా అంతకంటే ఎక్కువ గుడ్లు సులభంగా తినవచ్చు. మన కొలెస్ట్రాల్ స్థాయిపై గుడ్ల ప్రభావం గురించి పలు అధ్యయనాల్లో నమోదు చేశారు. దీనిలో రోజుకు 1-3 మొత్తం గుడ్లు తినే వ్యక్తుల్లో 'మంచి' కొలెస్ట్రాల్ పెరుగుతున్నట్లు గుర్తించారు. దీనికి విరుద్ధంగా 70 శాతం మంది వ్యక్తులు 'చెడు' ఒఆఒ కొలెస్ట్రాల్‌లో ఎలాంటి మార్పులు జరగలేదు. మిగిలిన పాల్గొనేవారిలో 'చెడు' కొలెస్ట్రాల్‌లో స్వల్ప పెరుగుదల ఉంది. ఇది ఆందోళన కలిగించే అంశం అయినప్పటికీ గుడ్లు తినడం వల్ల 'చెడు' ఒఆఒ కణాల పరిమాణాన్ని కూడా పెంచారు. పెద్ద ఒఆఒ కణాలు ఉన్న వ్యక్తులు గుండె జబ్బులకు తక్కువ ప్రమాదం కలిగి ఉంటారు. ఫలితాల ప్రకారం, రోజుకు మూడు గుడ్లు తినడం వల్ల ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఎలాంటి హానీ జరగదు. టైప్ 2 డయాబెటిస్: కొలెస్ట్రాల్ సమస్య కాకుండా, టైప్ 2 డయాబెటిస్ ఉన్న వ్యక్తులపై గుడ్డు అధికంగా ఉండే ఆహారం యొక్క ప్రభావం మరొక ఆందోళన కలిగించే అంశం. గుడ్డు వినియోగం అథెరోస్క్లెరోసిస్‌కు దోహదపడుతుందని పరిశోధనలు చూపిస్తున్నాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు గుడ్లు తీసుకున్న తర్వాత గుండె జబ్బులతో బాధపడే అవకాశం ఉందని కూడా అధ్యయనాల్లో తేలింది. టైప్ 2 డయాబెటిస్ ఉన్న వ్యక్తులపై చేసిన ఒక అధ్యయనం ప్రకారం, మూడు నెలల పాటు వారానికి ఆరు రోజులు, రోజుకు రెండు గుడ్లు తినడం వల్ల రక్తంలోని లిపిడ్ స్థాయిలు లేదా కొలెస్ట్రాల్‌పై పెద్దగా ప్రభావం పడలేదని తేలింది. అంతే కాకుండా, అనేక ఆరోగ్య ప్రభావాలు మన ఆహారంలోని ఇతర అంశాలపై ఆధారపడి ఉంటాయి. గుడ్లు తినడం మానేస్తే ఏంజరుగుతుంది?: ఒక్క మాటలో చెప్పాలంటే ఏమికాదు. అయితే, మీరు మీ పోషకాహారం కోసం గుడ్లపై ఎక్కువ ఆధారపడినట్లయితే, మీరు గుడ్లను తినడం మానేస్తే.. ఆ పోషకాహారాలను భర్తీ చేయడానికి మీరు మరొక మార్గాన్ని వెతుక్కోవాల్సి ఉంటుంది. శాకాహారం జంతు ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ పోషకాహార పదార్థాలు ఉపయోగకరమైన ప్రత్యామ్నాయాలు అని చూపించింది. గుడ్లను పూర్తిగా మానేయాలనుకునే వారు టోఫు, సోయా మరియు ఇతర ఆహార పదార్థాలు తినవచ్చు. గుడ్లలో ఉండే పోషకాలు ఇందులోనూ ఉంటాయి. అదనంగా, మీరు మీ ఆహారాన్ని విస్తరించడం ద్వారా మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. గుడ్లకు బదులుగా వీటిని తీసుకోవచ్చు: × సీఫుడ్ × వైట్-మీట్ × పౌల్ట్రీ పాలు × చీజ్ × పెరుగు × పంది నడుముభాగం × లీన్ గొడ్డు మాంసం × సీతాన్ × టోఫు × పప్పు × బీన్స్ × న్యూట్రిషనల్ ఈస్ట్ × హెంప్ సీడ్స్ × బఠానీలు × స్పిరులినా × క్వినోవా × మొలకెత్తిన ధాన్యాలు × సోయా పాలు × ఓట్స్ × వైల్డ్ రైస్ × చియా విత్తనాలు × గింజలు చివరగా.. గుడ్లు మీ ఏకైక ప్రోటీన్‌ల మూలం అయితే, మీరు ఆ అలవాటును మార్చుకుని, ఇతర ప్రొటీన్‌లను ప్రయత్నించాల్సిన సమయం ఆసన్నమైంది. నిజాయితీగా, మీరు గుడ్లు తినడం పూర్తిగా మానేస్తే మీ శరీరానికి పెద్దగా జరిగే నష్టం ఏమీ ఉండదు. పోషకాల మూలమైన గుడ్డును ఉన్నపళంగా మానేస్తే... ఇతర పోషకాల ఆహార పదార్థాలను తినాల్సి ఉంటుంది. లేకపోతే పోషకలోపం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. కానీ ప్రోటీన్ యొక్క ప్రాథమిక మరియు ఏకైక మూలం గుడ్డు ఉన్న వ్యక్తికి, గుడ్ల వినియోగాన్ని అకస్మాత్తుగా ఆపివేయడం వల్ల జీర్ణక్రియ సమస్యలు, మలబద్ధకం మొదలైన చిన్న చిన్న అనారోగ్యాలు ఏర్పడతాయి.

# బ్లాక్ పెప్పర్ టీ తాగడం వల్ల బరువు తగ్గుతారు, అదేలాగో.. సరైన మార్గం తెలుసుకోండి

నల్ల మిరియాలు భారతీయ వంటశాలలలో కనిపించే సాధారణ సుగంధ ద్రవ్యాలలో ఒకటి. దీనిని కూరలు, కూరగాయలు, రైతా, కూర మరియు పులావ్‌లలో విరివిగా ఉపయోగిస్తారు. ఈ మసాలా మినరల్స్ మరియు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. నల్ల మిరియాలు జలుబు మరియు ఫ్లూ నుండి కూడా ఉపశమనం కలిగిస్తాయి. ఇది అజీర్తి సమస్యను దూరం చేయడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. అవును, నల్ల మిరియాలు సరైన మార్గంలో మరియు సరైన పరిమాణంలో తీసుకుంటే, అది సహజంగా జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.నల్ల మిరియాలు యొక్క లక్షణాలను సద్వినియోగం చేసుకోవడానికి ఒక మార్గం మీ ఉదయం టీలో చేర్చడం. మన జీవక్రియ ఉదయం వేగవంతమైనది; మీరు ఈ తక్కువ కేలరీల టీతో దీన్ని వేగవంతం చేయవచ్చు. దీని కోసం, మీ టీలో 1/2-1 టీస్పూన్ తాజాగా పొడిచేసిన నల్ల మిరియాలు జోడించండి. నల్ల మిరియాలు మీ బరువును ఎలా తగ్గిస్తాయి మరియు దానిని ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకోండి.బ్లాక్ పెప్పర్ టీ బరువును ఎలా తగ్గిస్తుందినల్ల మిరియాలు విటమిన్లు మరియు ఖనిజాలలో పుష్కలంగా ఉన్నాయి, ఇది అనేక ఆరోగ్య వ్యాధులను నయం చేయడంలో సహాయపడుతుంది మరియు జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. విటమిన్ ఎ, కె, సి, మరియు కాల్షియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఈ మసాలాలో ఉన్నాయి. అదనంగా, నల్ల మిరియాలు ఆరోగ్యకరమైన కొవ్వు మరియు డైటరీ ఫైబర్ కలిగి ఉంటాయి. మసాలా ఆహారాలు దాని థర్మోజెనిక్ ప్రభావం కారణంగా జీవక్రియలో సహాయపడతాయని అధ్యయనాలు చూపిస్తున్నాయి. ఇది క్యాలరీలను వేగంగా కరిగించడంలో సహాయపడుతుంది. అదనంగా, నల్ల మిరియాలు జీర్ణక్రియ మరియు జీవక్రియను మెరుగుపరిచే పైపెరిన్ అనే సమ్మేళనాన్ని కలిగి ఉంటాయి. ఈ సమ్మేళనం నిజానికి మీ శరీరంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది మరియుభుజం నొప్పి తట్టుకోలేకపోతున్నారా? ఇదిగో మీకు ఓ సులభమైన మార్గం.. ఇలా చేయండి...భుజం నొప్పి తట్టుకోలేకపోతున్నారా? ఇదిగో మీకు ఓ సులభమైన మార్గం.. ఇలా చేయండి...నల్ల మిరియాలు టీ ఎలా తయారు చేయాలికావల్సినవి:2 కప్పుల నీరు1 స్పూన్ నల్ల మిరియాలు పొడి 1 స్పూన్ నిమ్మరసం1 బిబజూ తరిగిన అల్లం1 టేబుల్ స్పూన్ తేనెతయారీ విధానం: ఒక పాత్రలో నీళ్లు పోసి మరిగించాలి.



అన్ని పదార్థాలను పాన్‌లో వేసి తక్కువ వేడి మీద ఉడికించాలి. 3 నుండి 5 నిమిషాల తర్వాత వడగట్టి,ఇప్పుడు దానికి తేనె కలపండి. కషాయం తయారవ్వడానికి ఎక్కువసేపు ఉడికించాలి.ఎమంకీ ఫ్లూ తర్వాత టొమాటో ఫ్లూ వేగంగా వ్యాపిస్తోందా?ఈ లక్షణాల ఏంటో తెలుసా.. జాగ్రత్త...ఎనీఎజీబినీ టక్రీబీ: మంకీ ఫ్లూ తర్వాత టొమాటో ఫ్లూ వేగంగా వ్యాపిస్తోందా?ఈ లక్షణాల ఏంటో తెలుసా.. జాగ్రత్త...దీన్ని గుర్తుంచుకోండిఎండుమిర్చి ఆరోగ్యానికి మేలు చేస్తుంది, అయితే రోజులో ఎక్కువ మోతాదులో నల్ల మిరియాలు తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. ఒక రోజులో నల్ల మిరియాలు 1/2 టీస్పూన్ కంటే ఎక్కువ తినవద్దు. అలాగే, టీ అందరికీ సరిపోకపోవచ్చు. ఈ టీని మొదటిసారి తాగిన తర్వాత అన్నవాహిక మరియు కడుపులో మంటగా అనిపిస్తే, దానిని తాగడం మానేయండి.పైల్స్ సమస్యా? ఇది ఒక్కటి చాలు..మీ సమస్యను సమర్థవంతంగా పరిష్కరిస్తుంది....పైల్స్ సమస్యా? ఇది ఒక్కటి చాలు..మీ సమస్యను సమర్థవంతంగా పరిష్కరిస్తుంది....నల్ల మిరియాలు యొక్క ప్రయోజనాలునల్ల మిరియాలు యొక్క ప్రయోజనాలుఅనామ్లజనకాలు అధికంగా ఉంటాయి, ఫ్రీ రాడికల్స్ మీ కణాలను దెబ్బతీసే అస్థిర అణువులు.యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణం ఉంది.మీ మెదడు ప్రయోజనం పొందవచ్చు.రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది.కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించవచ్చు.క్యాన్సర్‌తో పోరాడే గుణాలు ఉండవచ్చు.

# తల్లిదండ్రుల గొడవ పిల్లల మానసిక ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?

అన్యోన్య దాంపత్యంలోనూ గొడవలు ఉంటాయి. దంపతుల మధ్య విభేదాలు వస్తాయి. వాటిని త్వరగానే పరిష్కారం చేసుకున్నప్పటికీ ఉండటం మాత్రం సహజం. తల్లిదండ్రుల తగాదాలు వారి పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.వాగ్వాదాలు, అవమానాలు, కొట్లాట, తరచూ గట్టిగా అరవడం లాంటివి దీర్ఘకాలంలో పిల్లలకి కొంత మానసిక నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది.తల్లిదండ్రుల మధ్య గొడవలు, వాగ్వాదాలు 6 నెలల పిల్లలపైనా ప్రభావం చూపుతోందని పలు పరిశోధనల్లో తేలింది. చిన్న పిల్లల నుండి వాళ్లు పెద్ద వాళ్లు అయినప్పటికీ తల్లిదండ్రుల గొడవ వారి మానసిక స్థితిని ప్రభావితం చేస్తుంది. తల్లిదండ్రులు పెద్దగా అరుచుకుంటూ గొడవ పెట్టుకుంటే వాళ్లు చాలా భయపడతారని చెబుతున్నారు నిపుణులు. అలాంటి వారితో తమ అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు చెప్పుకోవడానికి కూడా జంకుతారట.అభద్రతను కలిగిస్తుందిగొడవ కుటుంబ స్థిరత్వం గురించి పిల్లల భద్రతా భావాన్ని దెబ్బతీస్తుంది. తల్లిదండ్రులు దెబ్బలాడుకుంటే పిల్లలు విడాకుల గురించి ఆందోళన చెందుతారు.తల్లిదండ్రులు-పిల్లల సంబంధాన్ని ప్రభావితం చేస్తుందిఎప్పుడూ గొడవ పడటం వల్ల తల్లిదండ్రులకు కూడా ఒత్తిడిని ఎదుర్కొంటారు. ఒత్తిడికి గురైన తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపకలేకపోతారు. అదనంగా తల్లిదండ్రులు కోపంగా ఉన్నప్పుడు పిల్లల పట్ల ఆప్యాయత, ప్రేమ చూపించలేరు. ఇది పిల్లలతో ఉన్న సంబంధాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.పిల్లల్లో ఒత్తిడి తరచుగా లేదా తీవ్రమైన తగాదాలు వినడం పిల్లలకు ఒత్తిడిని కలిగిస్తుంది. ఒత్తిడి వారి శారీరక, మానసిక శ్రేయస్సుపై ప్రభావం చూపుతుంది.దీర్ఘకాలిక మానసిక ఆరోగ్య ప్రభావాలు:పలు అధ్యయనాల ప్రకారం తల్లిదండ్రుల మధ్య గొడవ, వాగ్వాదం ఎక్కువ రోజులు కొనసాగితే అది పిల్లల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని తేలింది. పిల్లలు చిన్నగా ఉన్నప్పటి నుండి వాళ్లు యుక్త వయస్సులోకే వచ్చే వరకు తల్లిదండ్రుల గొడవను ప్రత్యక్షంగా చూస్తూ పెరగడం వల్ల వారి ప్రవర్తన భిన్నంగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. అలాంటి పిల్లల్లో నిరాశ, ఆందోళన, ఇతరులతో సరిగ్గా ప్రవర్తించకపోవడం లాంటి సమస్యలు వస్తాయి.1. తగ్గిన అభిజ్ఞా పనితీరుతల్లిదండ్రులు గొడవ పడుతుంటే అది వారి పిల్లల్లో అభిజ్ఞా పనితీరును దెబ్బతీస్తుంది. తల్లిదండ్రులు తరచూ పోరాడుతున్నప్పుడు, పిల్లలు వారి దృష్టిని మరియు భావోద్వేగాలను నియంత్రించడంలో మరింత కష్టపడతారు. సమస్యలను వేగంగా పరిష్కరించగల శక్తి వారిలో ఉండదు. చదువు మధ్యలోనే మానేస్తారు లేదా పేలవమైన గ్రేడ్లు వస్తాయి.2. సంబంధాల సమస్యలుపేరెంట్స్ గొడవలు చూస్తూ పెరిగిన పిల్లలు ఇతరులతో మంచి సంబంధాన్ని కొనసాగించలేరు. వారికి మిత్రుల కంటే శత్రువులే ఎక్కువ ఉంటారు. అలాగే వారికి ఎవరినీ నమ్మలేరు. పెద్దయ్యాక ఆరోగ్యకరమైన సంబంధాలను కొనసాగించడానికి కూడా కష్టపడతారు.3. ప్రవర్తన సమస్యలుపిల్లలలో పెరిగిన దూకుడు,





అపరాధం మరియు ప్రవర్తన సమస్యలతో తల్లిదండ్రుల సంఘర్షణ ముడిపడి ఉంటుంది. అదనంగా పిల్లలు సామాజిక సమస్యలను కలిగి ఉంటారు. పాఠశాలకు సర్దుబాటు చేయడంలో కష్టాలు ఎదుర్కొంటారు.4. శారీరక సమస్యలుపిల్లల్లో అనోరెక్సియా, బులీమియా వంటి ఈటింగ్ డిసార్డర్స్ కు తల్లిదండ్రులే కారణమని చాలా అధ్యయనాలు తేల్చాయి. ఒక పిల్లవాడు నిద్ర సమస్యలు, కడుపునొప్పి లేదా తలనొప్పి వంటి పోరాటాల నుండి శారీరక ప్రభావాలను కూడా కలిగి ఉండవచ్చు.5. జీవితంపై ప్రతికూల దృక్పథం5. జీవితంపై ప్రతికూల దృక్పథంఅధిక సంఘర్షణ ఉన్న గృహాలలో పెరిగిన పిల్లలు వారి కుటుంబ సంబంధాలపై ప్రతికూల అభిప్రాయాలను కలిగి ఉంటారు. వారు తమను తాము ప్రతికూలంగా చూసుకునే అవకాశం కూడా ఎక్కువ.పోరాటం సమస్యాత్మకంగా మారినప్పుడు:పోరాటం సమస్యాత్మకంగా మారినప్పుడు:మీ పిల్లల వయస్సుతో సంబంధం లేకుండా లేదా మీరు వైవాహిక కలహాల ప్రభావాలను చూస్తున్నారా, మీరు ఎలా వాదిస్తున్నారో నిశితంగా పరిశీలించండి. మీ పోరాటాలు భౌతికంగా లేనందున అవి మీ పిల్లలకు హాని కలిగించవని కాదు. తల్లిదండ్రులు పిల్లలకు చేటు చేసేవి ఇంకా చాలా అంశాలు ఉన్నాయి. పిల్లలు తల్లిదండ్రులను చూసే నేర్చుకుంటారు. అది చెడు అయినా, మంచి అయినా పిల్లలను పెద్ద వాళ్లనే ఫాలో అవుతుంటారు. ఇతరుల పట్ల గౌరవం ఇవ్వడం కూడా తల్లిదండ్రుల ప్రవర్తనపైనే ఆధార పడి ఉంటుంది.ప్రభావాలను తగ్గించడం:కొన్ని సార్లు వాగ్వాదం మాటలు దాటిపోతుంది. అప్పుడు గుర్తుంచుకోవాల్సింది ఏమిటంటే.. పిల్లలు తాము ఏం చేస్తే వాళ్లు అదే నేర్చుకుంటారని మదిలో మెదలాలి. కళ్లతో చూసిన దాన్ని, చెవులతో విన్న దాన్ని మాత్రమే పిల్లలు నేర్చుకుంటారు. ఘర్షణ వల్ల పిల్లలపై ప్రభావం పడకుండా ఇలా ప్రయత్నించండి.1. పోరాటాన్ని చర్చించండిమీరు మరియు మీ భాగస్వామి విభేదిస్తున్న దాని గురించి మీరు నిర్దిష్టంగా తెలుసుకోవాల్సిన అవసరం లేనప్పటికీ, ఇలా చెప్పడానికి కుటుంబ సమావేశాన్ని నిర్వహించండి. అసలు వాగ్వాదం ఎందుకు జరిగిందని వారి వివరించాలి. అలా గొడవ పడటం తప్పు అని పిల్లలను క్షమాపణలు అడగాలి.2. పిల్లలకు భరోసా ఇవ్వండిఇది కేవలం వాదన మాత్రమేనని, పెద్ద సమస్యలకు సూచన కాదని వారికి గుర్తు చేయండి. మీరు ఇప్పటికీ ఒకరినొకరు ప్రేమిస్తున్నారని మరియు మీరు విడాకులు తీసుకోబోరని వారికి భరోసా ఇవ్వండి.3. పిల్లలను దగ్గరికి తీసుకోండిమీరు ఎప్పటికీ బలమైన కుటుంబం అని మీ పిల్లలు అర్థం చేసుకున్నారని నిర్ధారించుకోండి. కొన్నిసార్లు వాదనలు జరుగుతాయని మరియు ప్రజలు తమ నిగ్రహాన్ని కోల్పోవచ్చని వివరించండి. అయితే, మీ విభేదాలు ఉన్నప్పటికీ మీరందరూ ఒకరినొకరు ప్రేమిస్తారని వారికి వివరించాలి.

# నెలలు నిండకముందే పుట్టిన బిడ్డల సంరక్షణలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి

బిడ్డకు జన్మనివ్వడం అనేది ఓ అద్భుతమైన అనుభవం. తల్లి, తండ్రి కావడం అనేది ఓ మధురానుభూతి. కానీ శిశువులు నెలలు నిండకముందే పుడితే వారి సంరక్షణ కొంత సవాల్ తో కూడుకుని ఉంటుంది. వారు చాలా సున్నితంగా ఉంటారు. శిశువును కంటికి రెప్పలా జాగ్రత్తగా కాపాడుకోవాలి.శిశువుల పట్ల జాగ్రత్త అవసరం:నెలలు నిండకముందే పుట్టే శిశువుల శరీర భాగాలు పూర్తి స్థాయిలో ఎదగవు. పూర్తి స్థాయిలో బిడ్డ ఎదగకముందే జన్మిస్తే వారిని... ఇంక్యూబేటర్ లో ఉంచి చికిత్స అందిస్తారు. గర్భంలో ఉండే తరహా వాతావరణం కల్పించి బిడ్డను, లోపలి అవయవాలు ఎదిగేలా చేస్తారు. ఆ బిడ్డను దవాఖానా నుండి ఇంటికి తీసుకువచ్చినా కూడా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది.డైపర్ గాయాన్ని నివారించడానికి సాధారణ ఇంటి నివారణఏ వారంలో ప్రసవం జరుగుతుంది:సాధారణంగా 40 వారాల లోపు ప్రసవం జరుగుతుంది. ఇది 37 నుండి 40 వారాల మధ్య ఉంటుంది. కొంతమందిలో వారం నుండి 10 రోజుల తేడా ఉంటుంది. 37 వారాల లోపు పిల్లలు పుడితే దానిని ప్రిమెచ్యూర్ కోవలోకి వస్తారు. ఒకవేళ 28 వారాల లోపే ప్రసవం జరిగితే అలాంటి కేస్ ను ఎక్స్ ట్రీమ్ ప్రి మెచ్యూర్ గా పరిగణిసతారు. నెలలు నిండకుండానే పుట్టిన శిశువులను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలి.నవజాత శిశువు సంరక్షణకై 5 చిట్కాలు నవజాత శిశువు సంరక్షణకై 5 చిట్కాలుజాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఏమిటి?:నెలలు నిండని పిల్లలు తరచుగా ఇన్ఫెక్షన్లు, హైపోథెర్మియా, శ్వాస సమస్యలు చుట్టు ముడతాయి. అలాగే అలాంటి శిశువుల్లో అవయవాలు పూర్తి స్థాయిలో ఎదగవు. దీని ఫలితంగా, వారు గర్భాశయం వెలుపల ఉన్న తర్వాత ఒకసారి జీవితాన్ని సరిగ్గా స్వీకరించలేరు. అందుకే వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరం అవుతుంది..1. నాడీ వ్యవస్థలోని కొన్ని భాగాలు ఇంకా బాగా అభివృద్ధి చెందకపోవచ్చు.2. చర్మం కింద వేడిని ఉత్పత్తి చేసే కొవ్వు చాలా తక్కువ ఉంటుంది.3. శరీర బరువు లేదా తక్కువ కొవ్వు సమస్యల కారణంగా వారు తమ చర్మం నుండి త్వరగా వేడిని కోల్పోతారు.4. వారు అపరిపక్వ ఊపిరితిత్తులను కలిగి ఉండవచ్చు. ఇది శ్వాస సమస్యలకు దారితీయవచ్చు. 5. వారికి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందుకే వారు వివిధ అంటువ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.6. వారి మెదడులోని సిరలు సాధారణం కంటే సన్నగా మరియు అపరిపక్వంగా ఉంటాయి. అందువల్ల రక్తస్రావం అయ్యే అవకాశం ఉంది.తల్లి పాలు తాగే చంటి పిల్లల్లో వచ్చే పొట్ట(కోలిక్)నొప్పికి సహజ చిట్కాలు తల్లి పాలు తాగే చంటి పిల్లల్లో వచ్చే పొట్ట(కోలిక్)నొప్పికి సహజ చిట్కాలుప్రీమెచ్యూర్ బేబీస్ సంరక్షణ: 1. తల్లిపాలు ఇవ్వడంతల్లిపాలు బిడ్డ సంరక్షణ, పోషణకు ఎంతో ముఖ్యమైనవి. శిశువు పుట్టిన తర్వాత మొదటి 6 నెలల వరకు తల్లి పాలు తప్ప మరేది తినిపించకూడదు.2. వారికి చాలా దగ్గరగా ఉండాలిస్కిన్-టు-స్కిన్ కాంటాక్ట్ మీ బిడ్డ మరియు మీకు ఇద్దరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. దీనిని 'కంగారూ కేర్' అని కూడా అంటారు. బిడ్డను చర్మానికి దగ్గరగా అంటిపెట్టుకోవడం వల్ల వారు బరువు పెరుగుతారు. అలాగే తల్లి, తండ్రి శరీరం నుండి వచ్చే వెచ్చదనం వారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

ఇది వారి గుండె మరియు శ్వాస రేటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది వారికి ఎక్కువ సమయం ప్రశాంతంగా మరియు గాఢనిద్రలో గడపడానికి సహాయపడుతుంది.3. సేఫ్ స్లీపింగ్ మార్గదర్శకాలుశిశువులతో కలిసి తల్లి నిద్రపోవాలి. పడుకుని పాలు ఇవ్వడం చాలా కంఫర్ట్ గా ఉంటుంది. అలాగే పక్కనే బిడ్డను చూసుకుంటూ ఉండటానికి మించిన మధురానుభూతి మరోటి దొరకదు. ఇది మెదడులో పాజిటివ్ సంకేతాలను ఇస్తుంది. ఏది ఏమైనప్పటికీ, 3 నెలల లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న నెలలు నిండకముందే జన్మించిన పిల్లలు సాధారణంగా కో-స్లీప్ లో ఉన్నప్పుడు సడెన్ ఇన్ ఫ్యాంట్ డెత్ సిండ్రోమ్‌కు ఎక్కువగా గురవుతారని గుర్తుంచుకోవాలి. అందువల్ల మీరు మీ బిడ్డ పక్కన ఒకే గదిలో పడుకోవచ్చు. మీ మంచం పక్కన తొట్టిలో శిశువును నిద్రపుచ్చవచ్చు.4. బిడ్డ ఎదుగుదలను పర్యవేక్షించాలి:వైద్యుల వద్దకు ఎప్పటికప్పుడు వెళ్లాలి. వారి ఆరోగ్యానికి సంబంధించి రెగ్యులర్ చెకప్స్ చేయించాలి. ఇలా టైమ్-టు-టైమ్ వెళ్లడం ద్వారా శిశువు ఆరోగ్యంపై డాక్టర్లకు అవగాహన ఏర్పడుతుంది. అలాగే శిశువు ఎదుగుదలను తల్లి ఎప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలి.5. బిడ్డ ఎదగడానికి సాయం చేయాలి:మీ బిడ్డ ఎల్లప్పుడూ సంపూర్ణంగా, మంచి ఆరోగ్యంతో ఉండాలి. శిశువు ప్రాథమిక అవసరాలను ఎప్పటికప్పుడు తీర్చాలి. అది శిశువు వృద్ధి చెందడానికి సహాయపడుతుంది. శిశువుతో ఆడుకోవడానికి సరైన సమయాన్ని వెచ్చించాలి. శిశువు ఇష్టాలు, అయిష్టాలను తెలుసుకోవాలి.. అవసరమైన సాయాన్ని పొందాలిబిడ్డ సంరక్షణలో ఇతర కుటుంబసభ్యుల నుండి సాయం పొందాలి. శిశువును తల్లి ఒక్కరే జాగ్రత్తగా చూసుకోవడం చాలా కష్టసాధ్యం కాబట్టి భర్త లేదా ఇతర కుటుంబసభ్యుల సాయం అడగాలి. మీరు ఓకే అనుకున్నప్పుడు సరైన వ్యాయామం చేయాలి. దానికి కొంత సమయాన్ని కేటాయించాలి. ఈ చిన్న విరామాలు తరచుగా మీరు ముందుకు సాగడానికి మరియు మీ బిడ్డతో అభివృద్ధి చెందడానికి అవసరమైన శక్తిని కనుగొనడంలో మీకు బాగా సహాయపడతాయి.

# పసికూనపై ప్రతాపం.. క్లీన్ స్వీప్ చేసిన విండీస్, ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డు కూడా..!




షార్జా వేదికగా యూఏఈతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను వెస్టిండీస్ 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. నిన్న జరిగిన మూడో వన్డేలో విండీస్ ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చి పసికూనపై ప్రతాపం చూపింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ.. విండీస్ స్పిన్నర్లు కెవిన్ సింక్లెయిర్ (4/24), కారియ (2/34) మాయాజాలం ధాటికి 36.1 ఓవర్లలో 184 పరుగులకు చాపచుట్టేసింది.యూఏఈ ఇన్నింగ్స్‌లో భారత సంతతి ఆటగాడు అరవింద్ (70) టాప్ స్కోరర్‌గా నిలువగా.. కెప్టెన్ ముహమ్మద్ వసీం (42), రమీజ్ షెహజాద్ (27), అలీ నసీర్ (13) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విండీస్.. అలిక్ అతనాజే (45 బంతుల్లో 65; 9 ఫోర్లు, 3 సిక్సర్లు), షామారా బ్రూక్స్ (39), రోస్టన్ ఛేజ్ (27 నాటౌట్) రాణించడంతో మరో 89 బంతులు మిగిలుండగానే 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. యూఏఈ బౌలర్లలో అయాన్ అఫ్జల్, ముహమ్మద్ జవాదుల్లా, కార్తీక్ మెయ్యప్పన్ తలో 2 వికెట్లు పడగొట్టారు. కాగా, ఈ సిరీస్‌లో తొలి రెండు వన్డేల్లో విండీస్ ఘన విజయాలు సాధించిన విషయం తెలిసిందే.

# మిగతా వారు ఏదో ఒక రకంగా పనికొచ్చారు.. నువ్వెందుకు, దండగ.. ఉమేశ్‌పై ఫ్యాన్స్ ఫైర్



ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో టీమిండియా పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఏదో అద్భుతం జరిగితే తప్ప, ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలవలేదు.గెలవడం పక్కన పెడితే, కనీసం డ్రా కూడా చేసుకోలేదు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు 296 పరుగుల ఆధిక్యంలో ఉంది. చేతిలో 6 వికెట్లు ఉన్నాయి. లంచ్ అనంతరం కొన్ని ఓవర్ల? పాటు బ్యాటింగ్ చేసి, 450కిపైగా టార్గెట్ సెట్ చేయాలన్నది ఆసీస్ ప్రణాళిక కావచ్చు. క్రీజ్‌లో లబూషేన్ (41), గ్రీన్ (7) ఉన్నారు.కాగా, ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ ఉమేశ్‌యాదవ్ తేలిపోవడంపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస ప్రభావం కూడా చూపలేకపోతున్నాడని దుమ్మెత్తిపోస్తున్నారు. ఉమేశ్‌ను అనవసరంగా తీసుకున్నారని మేనేజ్‌మెంట్‌పై మండిపడుతున్నాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడో లేదో తెలుసుకోకుండా ఉమేశ్‌ను లండన్ ఫ్లైట్ ఎక్కించారని ఆరోపిస్తున్నారు.షమీ, సిరాజ్ స్పెషలిస్ట్ రైట్ ఆర్మ్ పేసర్లుగా ఉన్నప్పుడు, ఉమేశ్‌ను తీసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీస్తున్నారు. ఆసీస్ టాపార్డర్ లెఫ్ట్, రైట్ హ్యాండ్ బ్యాటర్ల కలయికతో ఉంటుందని తెలిసినప్పుడు, మూడో పేసర్‌గా లెఫ్ట్ ఆర్మ్ పేసర్ జయదేవ్ ఉనద్కత్‌ను తీసుకోవాల్సి ఉండిందని అంటున్నారు. ఉనద్కత్‌పై కూడా సదభిప్రాయం లేనప్పుడు మ్యాచ్ విన్నర్, అనుభవజ్ఞుడైన అశ్విన్‌ను అయినా తీసుకోవాల్సిందని కామెంట్స్ చేస్తున్నారు.జట్టులో మిగతా ఆటగాళ్లంతా ఏదో ఒక? రకంగా అయినా ఉపయోగపడ్డారని.. ఉమేశ్ తన పాత్రకు కనీస న్యాయం కూడా చేయలేకపోయాడని మండిపడుతున్నాడు. ఒకవేళ టీమిండియా ఓడిపోతే, దానికి ప్రధాన కారణం ఉమేశ్‌యాదవే అవుతాడని అంటున్నారు. స్పిన్నర్లుకు ఏ మాత్రం సహకరించని పిచ్‌పై జడేజా 3 వికెట్లు తీస్తే.. ఉమేశ్ 30 ఓవర్లు వేసి వికెట్ కూడా తీయకపోగా ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడని ధ్వజమెత్తుతున్నారు. ఓవరాల్‌గా ఉమేశ్‌ను టార్గెట్ చేసి దుమ్మెత్తిపోస్తున్నారు.ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 469 ఆలౌట్ (హెడ్ 163, స్మిత్ 121, సిరాజ్ 4/108)భారత్ తొలి ఇన్నింగ్స్: 296 ఆలౌట్ (రహానే 89, ఠాకూర్ 51, కమిన్స్ 3/83)ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: 123/4 (లబూషేన్ 41 బ్యాటింగ్, జడేజా 2/25)ఆసీస్ 296 పరుగుల ఆధిక్యంలో ఉంది

# ఇటువంటి కమ్‌బ్యాక్ ఇప్పటి వరకూ చూడలేదు.. అతడొక అద్భుతం: గంగూలీ

ఆస్ట్రేలియాతో జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్‌లో టీమిండియా వెటరన్ ఆటగాడు అజింక్య రహానే అద్భుత ప్రదర్శన కనబరిచిన సంగతి తెలిసిందే. దాదాపు ఏడాదిన్నర తర్వాత జట్టులోకి వచ్చిన రహానే కీలక ఇన్నింగ్స్ ఆడాడు.కోహ్లి, రోహిత్, పుజారా వంటి స్టార్ ఆటగాళ్లు విఫలమైన చోట.. రహానే తన అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును అదుకున్నాడు.129 బంతుల్లో 89 పరుగులు చేసిన రహానే.. శార్దూల్ ఠాకూర్ (51)తో కలిసి ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కించాడు. ఇక రీ ఎంట్రీలో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన రహానేపై భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ప్రశంసల వర్షం కురిపించాడు. ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నప్పటికీ.. రహానే మాత్రం పోరాట పటిమ కనబరిచాడని దాదా కొనియాడాడు.”రహానే 18 నెలల పాటు అతడు టెస్టు క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. రీ ఎంట్రీ మ్యాచ్‌లోనే రహానే ఈ తరహా ఇన్నింగ్స్ ఆడటం అంత ఈజీ కాదు. అయినప్పటికీ అతడు మాత్రం అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. చాలా మంది అతడి కెరీర్ ముగిపోయిందని భావించారు. నిజానికి రహానే కూడా అదే అనుకుని ఉంటాడు. భారత్ క్రికెట్‌లో ఒక బ్యాటర్ తిరిగి జట్టులో చోటు సంపాదించుకుని తనను తాను నిరూపించుకోవడం అంత సులువు కాదు.రహానే రీ ఎంట్రీ మాత్రం అద్భుతం. గతంలో చాలా మంది ఆటగాళ్లు కొంత కాలం పాటు జట్టుకు దూరంగా ఉండి రీ ఎంట్రీ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. కానీ రహానే వంటి రీ ఎంట్రీ నేను ఇప్పుడు వరకు చూడలేదు. ఓ వైపు వికెట్లు పడుతున్నప్పటికీ అతడు మాత్రం తన పోరాటాన్ని కొనసాగించాడు అని స్టార్‌స్పోర్ట్స్ షోలో గంగూలీ పేర్కొన్నాడు.




# విధ్వంసం సృష్టించిన కర్రన్ బ్రదర్స్.. సిక్సర్ల సునామీ




టీ20 బ్లాస్ట్‌లో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్స్, బ్రదర్స్ సామ్ కర్రన్, సామ్ కర్రన్‌లు విధ్వంసం సృష్టించారు. ససెక్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వీరు ఆకాశమే హద్దుగా చెలరేగారు.తొలుత సామ్ (35 బంతుల్లో 68; 6 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆఖర్లో టామ్ (9 బంతుల్లో 29; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడి అసలుసిసలు టీ20 మజాను ప్రేక్షకులకు అందించారు. వీరికి తోడు లారీ ఈవాన్స్ (51 బంతుల్లో 93; 13 ఫోర్లు, 3 సిక్సర్లు) కూడా చెలరేగడంతో సర్రే నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగుల భారీ స్కోర్ చేసింది. టీ20 బ్లాస్ట్‌లో ఇది నాలుగో అత్యుత్తమ స్కోర్. ససెక్స్ బౌలర్లలో తైమాల్ మిల్స్, హెన్రీ క్రొకోంబ్ తలో 2 వికెట్లు, మెక్ ఆండ్రూ, షాదాబ్ ఖాన్ చెరో వికెట్ పడగొట్టారు.అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ససెక్స్.. సునీల్ నరైన్ (3/12), కెమరూన్ స్టీల్ (3/41), విల్ జాక్స్ (2/29), టామ్ లావెస్ (2/17) ధాటికి 14.5 ఓవర్లలో 134 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. ఫలితంగా సర్రే 124 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ససెక్స్ ఇన్నింగ్స్‌లో టామ్ క్లార్క్ (43) టాప్ స్కోరర్‌గా నిలువగా.. టామ్ అల్సోప్ (17), మైఖేల్ బుర్గెస్ (12), డానియల్ ఇబ్రహీం (17), హడ్సన్ ప్రెంటిస్ (11)లు రెండంకెల స్కోర్‌లు చేశారు.కాగా, ఐపీఎల్‌లో కోట్లు కుమ్మరించినా ఆడని సామ్ కర్రన్ స్వదేశంలో జరుగుతున్న టీ20 బ్లాస్ట్‌లో మాత్రం చెలరేగిపోతున్నాడు. కర్రన్ ఈ లీగ్‌లో ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌ల్లో మెరుపు వేగంతో పరుగుల సాధించడంతో (237, 13 సిక్సర్లు) పాటు వికెట్లు (7) కూడా తీస్తున్నాడు. కర్రన్ మెరుపు ఇన్నింగ్స్‌ల కారణంగా సర్రే పలు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది.

# ‘ఆస్ట్రేలియా బాల్ టాంపరింగ్ చేసింది.. అందుకే కోహ్లి ఔటయ్యాడు’




భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌పై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ సంచలన వాఖ్యలు చేశాడు. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా బాల్ ట్యాంపరింగ్ పాల్పడందని బాసిత్ అలీ ఆరోపణలు చేశాడు.15 ఓవర్‌లో ఆసీస్ బాల్ ట్యాంపరింగ్ చేసందని, కోహ్లి, పుజారాలు ఔట్ కావడానికి ఇదే కారణమని అతడు అన్నాడు.”కామెంటరీ బాక్స్‌లోంచి మ్యాచ్ చూస్తున్న వారికి, అంపైర్‌లకు ముందుగా చప్పట్లు కొట్టాలి అనుకుంటున్నాను. ఆస్ట్రేలియా కచ్చితంగా బంతి స్వరూపాన్ని మార్చేందుకు ఏదో చేసింది. ఎవరూ దాని గురించి మాట్లాడటం లేదు. బ్యాటర్లు కూడా దాన్ని పెద్దగా గమనించలేదు.బ్యాటర్లు బాల్ ను వదిలేస్తూ బౌల్డ్ అయ్యారు. అంతే తప్ప ఏం జరుగుతుందని ఆలోచించలేకపోయారు. ఈ ఆరోపణలకు నా దగ్గర ఆధారం కూడా ఉంది. భారత ఇన్నింగ్స్ 17, 18, 19 ఓవర్లు ఓసారి చూడండి. విరాట్ కోహ్లి ఔటైనప్పుడు బంతికి మెరుపు ఏవైపు ఉందో ఓ సారి గమనించండి. మిచెల్ స్టార్క్ బంతి పట్టుకున్నప్పుడు మెరుపు బంతికి బయటి ఉంది.కానీ బంతి మాత్రం లోపలకు వచ్చింది. మెరుపు బయట వైపు ఉండి బంతి ఎప్పుడూ రివర్స్ స్వింగ్ అవ్వదు. ఆసీస్ ఏదో చేసింది. అదే విధంగా జడేజా బాల్ ను ఆన్ సైడ్ ఆడుతుంటే అది పాయింట్ వైపు వెళ్తోంది. ఇది అంపైర్‌లకు కనిపించలేదా? ఈ చిన్న విషయాన్ని ఎవరూ గుర్తించలేకపోయారు అంటూ అలీ తన యూట్యూబ్ ఛానెల్‌లో విమర్శలు గుప్పించాడు.

# బజ్‌బాల్ లేదు తొక్కా లేదు.. మీ పప్పులు మా ముందు ఉడకవు.. ఇంగ్లండ్‌కు స్టీవ్ స్మిత్ వార్నింగ్

టీమిండియాతో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 ఫైనల్లో సెంచరీతో కదంతొక్కి, తన జట్టును పటిష్ట స్థితిలో ఉంచిన ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్..త్వరలో ఇంగ్లండ్‌తో ప్రారంభంకానున్న యాషెస్ సిరీస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మైండ్ గేమ్‌లో భాగంగా స్టీవ్.. ఇప్పటి నుంచే ఇంగ్లండ్‌ను టార్గెట్ చేయడం మొదలుపెట్టాడు. ఇంగ్లీష్ క్రికెటర్లను మానసికంగా దెబ్బకొట్టేందుకు మాటల యుద్ధానికి దిగాడు.ఇటీవలికాలంలో టెస్ట్‌ల్లో ఇంగ్లండ్ అవళంభిస్తున్న బజ్‌బాల్ అప్రోచ్‌ను తక్కువ చేస్తూ.. మాపై ఇంగ్లీష్ బ్యాటర్లకు అంత సీన్ ఉండదని విర్రవీగాడు. ఇతర జట్లపై బజ్‌బాల్ అప్రోచ్ ప్రభావం చూపి ఉండవచ్చని, మా ముందు మాత్రం వారి పప్పులు ఉడకవని గొప్పలు పోయాడు. తమ బౌలర్ల ముందు బజ్‌బాల్ అప్రోచ్ వర్కౌట్ కాదని ధీమా వ్యక్తం చేశాడు. ఇంకా చెప్పాలంటే తమ బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టడం ఖాయమని తెలిపాడు.కాగా, ఇంగ్లండ్ బజ్ బాల్ అప్రోచ్ అంటూ టెస్ట్‌ల్లో వేగాన్ని పెంచింది. గడిచిన ఏడాది కాలంలో ఆ జట్టు 4.85 రన్‌రేట్‌తో పరుగులు సాధించి, 13 మ్యాచ్‌ల్లో 11 విజయాలు సాధించింది. ఇంగ్లీష్ టీమ్‌లోని ఐదుగురు 75కుపైగా స్ట్రయిక్ రేట్‌తో పరుగులు సాధించారు. ఇదే జోరును ఇంగ్లండ్ త్వరలో ప్రారంభంకానున్న యాషెస్ సిరీస్‌లో కూడా కొనసాగించాలని చూస్తుంది. అయితే, పటిష్టమైన ఆసీస్ బౌలింగ్ అటాక్ ముందు బజ్‌బాల్ అప్రోచ్ ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవచ్చని విశ్లేషకుల అంచనా. మరి బజ్‌బాల్‌తో ఇంగ్లండ్ బ్యాటర్లు ఆసీస్‌పై పైచేయి సాధిస్తారో లేక ఆసీస్ బౌలర్లే ఎదురుదాడికి దిగి ఇంగ్లీష్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడతారో వేచి చేడాలి.

ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య ఇంగ్లండ్ వేదికగా జరిగే యాషెస్ సిరీస్ షెడ్యూల్..


తొలి టెస్ట్, జూన్ 16-20, ఎడ్జ్‌బాస్టన్

రెండో టెస్ట్, జూన్ 28-జులై 2, లార్డ్స్

మూడో టెస్ట్, జులై 6-10, హెడింగ్లే

నాలుగో టెస్ట్, జులై 19-23, ఓల్డ్ ట్రాఫర్డ్

ఐదో టెస్ట్, జులై 27-31, ఓవల్





# టిక్కెట్లు కొంటున్న స్టార్లు.. ప్రజలతో కొనిపిస్తారా?




రామాయణేతిహాసం నేపథ్యంలో ఆదిపురుష్ 3డి తెరకెక్కి విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. జూన్ 16 (డే1)న గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్ల ఓపెనింగ్ లు సాధించాలని చిత్రబృందం ఆశిస్తోంది. ట్రైలర్లతో హైప్ పెరిగింది కాబట్టి ఈ చిత్రం భారీ ఓపెనింగులతో వెయ్యి కోట్ల మార్కు వసూళ్లను చేరుతుందని అభిమానులు భావిస్తున్నారు.సాహో -రాధే శ్యామ్ లతో ఫ్లాపులు ఎదురైనా కానీ.. బాహుబలి ఫ్రాంచైజీ మానియా ఇంకా ప్రభాస్ కి ఫేవర్ గా పని చేస్తోంది. అది ఆదిపురుష్ కి కలిసొస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.ఆసక్తికరంగా ఈ సినిమాకి బజ్ పెంచేందుకు రకరకాల ప్రయత్నాలు సాగుతున్నాయి. ముఖ్యంగా స్టార్ హీరోలు స్వయంగా టిక్కెట్లు కొని పేదలు అనాథలు వృద్ధాశ్రయాలకు పంచుతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ 10000 టిక్కెట్లు కొని అనాథ పిల్లలకు పంచుతున్నారు. సినిమా మొదటి రోజునే వీరంతా వీక్షించవచ్చు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్ వృద్ధాశ్రమాలు ప్రభుత్వ పాఠశాలలకు డొనేట్ చేసేందుకు పెద్ద సంఖ్యలో టిక్కెట్ లను కొనుగోలు చేశారు.ఇప్పుడు టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ కూడా 10000 టిక్కెట్లు కొని పేద పిల్లలకు అభిమానులకు పంచుతారని అంటున్నారు. ఈ రకంగా టికెట్లు కొని చారిటీ చేయడం అన్నది ప్రోత్సహించదగిన పరిణామం. రామాయణం లాంటి గొప్ప ఇతిహాస కథను అందులో ఔన్నత్యాన్ని అందరూ తెలుసుకునేందుకు ఉపకరిస్తుంది.ఇటీవలే తిరుపతిలో భారీగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆదిపురుష్ కి ఇది భారీ ప్రచారం. ఇప్పుడు స్టార్ సెలబ్రిటీలు టిక్కెట్లు కొని పేదలు అనాథలకు పంచుతుండడంతో అందరి దృష్టిని ఇది ఆకర్షిస్తోంది.ఇలా టిక్కెట్లు కొనే స్టార్ హీరోల అభిమానులంతా థియేటర్లకు వచ్చి ఆదిపురుష్ సినిమాని వీక్షిస్తే చాలు బంపర్ హిట్టవుతుందంటూ ఆశిస్తున్నారు. తమ ఫేవరెట్ స్టార్లే టికెట్లు కొని పంచుతుంటే దీనిని స్ఫూర్తిగా తీసుకుని అభిమానులు సినిమాని వీక్షించేందుకు వీలుంటుంది.ఆదిపురుష్ 3డి టీజర్ ఆకట్టుకోవడంలో విఫలమైనా ట్రైలర్లతో బజ్ పెంచడంలో ఓంరౌత్ సక్సెసయ్యాడు. ప్రభాస్- కృతి సనోన్ జంట కెమిస్ట్రీ ఇప్పటికే ఆకట్టుకుంది. రావణ్ గా సైఫ్ ఖాన్ భీకరమైన రూపం నటన సినిమాకే హైలైట్ గా నిలుస్తుందని అంతా ఆశిస్తున్నారు. ముఖ్యంగా వీఎఫ్ ఎక్స్ మాయ ప్రజల్ని ఏమేరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.

# రానా కి అర్జెంట్ హిట్ కావాల్సిందే..!

దగ్గుబాటి వారసుడు రానా తనకంటూ ఒక సెపరేట్ ఫ్యాన్ ఏర్పరచుకోవడంలో కొంత మేరకు సక్సెస్ అయినా స్టార్ క్రేజ్ కి మాత్రం ఇంకా దూరంగా ఉన్నాడని చెప్పొచ్చు. ముందు వరుస బెట్టి ఒక మూడు నాలుగు మాంచి కమర్షియల్ సినిమాలు కొడితే స్టార్ రేంజ్ వచ్చేస్తుంది. కానీ రానా అలాంటి ఇమేజ్ వద్దనుకున్నాడు అందుకే స్టార్ వారసుడి గా ఒక మంచి మాస్ సినిమా తో డెబ్యూ ఇవ్వాల్సిన అవసరం ఉన్నా లీడర్ అంటూ ఒక మంచి ప్రయత్నంతో వచ్చాడు. మొదటి సినిమా తోనే తన టేస్ట్ ఏంటన్నది చూపించాడు రానా.కానీ ఆడియన్స్ కు కావాల్సింది తమ హీరో రికార్డులు రివార్డులు అనుకోవచ్చు అయితే రానా హీరో గా కన్నా విలన్ గా రికార్డులు సృష్టించాడు. బాహుబలి ఆ రేంజ్ లో హిట్ అయ్యింది అంటే కేవలం ప్రభాస్ ఒక్కడి వల్ల అని చెప్పడం కరెక్ట్ కాదు.. భళ్లాలదేవ పాత్ర లో రానా అభినయం పాన్ ఇండియా లెవెల్ లో ఆడియన్స్ ని ఫిదా చేసింది. అందుకే నేషనల్ వైడ్ గా రానా కు మంచి ఫ్యాన్స్ ఏర్పడ్డారు. రానా కూడా రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేస్తే ఇంకా ఎక్కువ క్రేజ్ వచ్చేది కానీ తన దారి వేరే అంటూ రానా ప్రయత్నాలు చేస్తున్నాడు.లాస్ట్ ఇయర్ 1945 భీమ్లా నాయక్ విరాట పర్వం సినిమాల తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు రానా. వాటి లో భీమ్లా నాయక్ హిట్ కాగా విరాటపర్వం భారీ అంచనాల తో వచ్చి నిరాశపరచింది. విరాటపర్వం డిజిటల్ రిలీజ్ టైం లో అందరు సినిమా సూపర్ అనేశారు. ప్రస్తుతం రానా తన నెక్స్ట్ సినిమా వేటలో ఉన్నాడు. తన మార్క్ సినిమా ప్రయత్నాల తో ఉన్న రానాకి అర్జెంట్ గా ఒక మంచి హిట్ పడాల్సిన టైం వచ్చింది.ఎందుకంటే యువ హీరోలంతా కూడా కొత్త కథలతో ప్రయోగాలు చేస్తూ సూపర్ హిట్ కొడుతున్నారు. కానీ రానా మాత్రం ఇంకా అలానే ఉన్నాడు. రానా కెరీర్ లో స్ట్రాంగ్ కమర్షియల్ హిట్ పడితే దగ్గుబాటి ఫ్యాన్స్ కి కొంత ఉత్సాహం వచ్చే ఛాన్స్ ఉంది. ఓ పక్క వెంకటేష్ తన




మార్క్ సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తున్నారు. వెంకటేష్ రానా కలిసి చేసిన రానా నాయుడు వెబ్ సీరీస్ మాత్రం నార్త్ సైడ్ బ్లాక్ బస్టర్ అయ్యింది.తెలుగు లో ఆ వెబ్ సీరీస్ కొద్దిగా అడల్ట్ డోస్ ఎక్కువైందని కామెంట్స్ వచ్చినా హిందీ లో ఆ వెబ్ సీరీస్ ను తెగ చూసేశారు. అంతే కాదు ఆ వెబ్ సీరీస్ వల్ల రానా కి అక్కడ మరింత క్రేజ్ ఏర్పడింది. ప్రస్తుతం రానా నాయుడు 2 చేస్తున్న రానా తెలుగు సినిమాల అప్డేట్ విషయంలో మాత్రం లేట్ చేస్తున్నాడు. దగ్గుబాటి రానా బాక్సాఫీస్ దడదడలాడించే సినిమా కోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. మరి వారి ఆకలి ఎప్పుడు తీరుస్తాడో చూడాలి.

# బాబోయ్ కొంపదీసి 'బ్రో ' ని కొనసాగిస్తారా ఏంటి..?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మెగా మేనల్లుడు సాయి తేజ్ కలిసి చేస్తున్న సినిమా బ్రో. తమిళంలో సూపర్ హిట్ అయిన వినోదయ సీతం రీమేక్ గా సినిమాను తెలుగులో బ్రో అంటూ రీమేక్ చేస్తున్నారు. ఈ రీమేక్ లో పవన్ నటించడం మెయిన్ హైలెట్ గా నిలిచింది.త్రివిక్రం సమక్షంలో రైటింగ్ జరిగింది కాబట్టి సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. బ్రో సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది. సినిమా అనుకున్న విధంగా 3 నెలల్లో పూర్తి చేసి రిలీజ్ చేయాలని ప్లానింగ్ ని పర్ఫెక్ట్ గా ఎగ్జిక్యూట్ చేస్తున్నారు.తమిళంలో వినోదయ సీతం సముద్రఖని నటించి దర్శకత్వం వహించారు. తెలుగు వెర్షన్ ని ఆయన డైరెక్ట్ చేయడానికి కారణం కూడా పవనే అని టాక్. మరో దర్శకుడు ఎందుకు అతన్నే డైరెక్ట్ గా తీసుకుంటే ఎలాగు త్రివిక్రం అంతా సెట్ చేస్తాడని పవన్ చెప్పినట్టు తెలుస్తుంది.అందుకే సముద్రఖని తెలుగు వెర్షన్ ని డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా విషయంలో సముద్రఖని వర్కింగ్ స్టైల్ పవన్ కి బాగా నచ్చింది. సినిమా పవన్ కి సంబంధించిన టాకీ పార్ట్ మొత్తం కేవలం 21 రోజుల్లో పూర్తి చేశాడు సముద్రఖని.ఇక ఈ సినిమా టైం లోనే పవన్ సముద్రఖని ల మధ్య మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమాను సముద్రఖని అనుకున్నది అనుకున్న విధంగా తీస్తుండటం వల్ల అతని మీద నమ్మకం పెరిగిందని తెలుస్తుంది. అందుకే బ్రో కాంబినేషన్ ని కొనసాగించేలా మరో సినిమా చేయాలని ఫిక్స్ అయ్యారట. అవును సముద్రఖని డైరెక్షన్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరో సినిమా ఉండబోతుందని తెలుస్తుంది. అయితే ఇక్కడే పవర్ స్టార్ ఫ్యాన్స్ కి కంగారు మొదలైంది.వినోదయ సీతం రీమేక్ నే ఫ్యాన్స్ ఒప్పుకోవడం చాలా కష్టమైంది. కానీ బ్రో మోషన్ పోస్టర్ వచ్చాక కాస్త కుదుట పడ్డారు. కానీ మళ్లీ అదే కాంబినేషన్ సినిమా అంటే మాత్రం బాబోయ్ ఏంటిది అనేస్తున్నారు. కొంపదీసి బ్రో సినిమాకు సీక్వెల్ గా ఏమి ప్లాన్ చేయట్లేదు కదా అని అంటున్నారు .బ్రో కథ కాకుండా పవన్ కోసం ఒక పవర్ ఫుల్ స్టోరీ సముద్రఖని రాసుకున్నాడట. బ్రో వర్కింగ్ టైం లో సముద్రఖని కష్టాన్ని గుర్తించిన పవన్ అతనికి మరో ఛాన్స్ ఇవ్వాలని ఫిక్స్ అయ్యారు.అలా బ్రో కాంబో మరో సినిమా చేయబోతున్నారు. అయితే అది వెంటనే ఉంటుందా లేక కొద్దిగా టైం పడుతుందా అన్నది మాత్రం తెలియాల్సి ఉంది. పవన్ సినిమా సెట్స్ మీదకు వెళ్లేదాకా ఏం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి. సో బ్రో కాంబో రిపీట్ అయినా ఇప్పుడప్పుడే ఆ సినిమా ఉండే ఛాన్స్ లేదని చెప్పొచ్చు.



# భారతదేశం లో అత్యంత ధనికుడైన కమెడియన్?



సుమారు 1000 పైగా చిత్రాల్లో నటించి గిన్నిస్ రికార్డ్ స్థాయిని చేరుకున్న మేటి హాస్య నటుడు బ్రహ్మానందం ఇటీవల పాత్రల ఎంపికల పరంగా చాలా సెలెక్టివ్ గా మారారు. ఇప్పుడు విరామ సమయాన్ని తనకు నచ్చిన విధానంలోనే ఎక్కువ సమయం గడుపుతున్నాడు. డ్రాయింగ్ తనకు చాలా ఇష్టమైన మరో కళ. అందుకే ఎక్కువ సమయం చిత్రలేఖనంతోనే గడుపుతున్నారని టాక్ ఉంది.బ్రహ్మానందం పేరులోనే ఆనందం ఉంది. అసలు వృద్ధాప్యం అన్నదే తనకు లేదు. నటుడిగా ఉన్నత శిఖరాలకు చేరిన బ్రహ్మీకి దేనిలోనూ కొదవేమీ లేదు. తనదైన నటన కామెడీ టైమింగ్ ఆహార్యంతో కోట్లాది మంది ప్రజల్ని అలరించిన అసాధారణ హాస్య నటుడిగా అతడి స్థాయి ఎంతో గొప్పది.హాస్యంతో ఎమోషనల్ పాత్రలతో ఆయన మెప్పించారు. చిరస్థాయిగా అందరి గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉన్నారు. దశాబ్దాల కెరీర్ లో బ్రహ్మీ విభిన్నమైన పాత్రలు చేస్తూ భారతీయ చలనచిత్ర పరిశ్రమ ఐకాన్ గా నిలిచారు.ఇప్పటికీ ఏజ్ లెస్ బ్రహ్మీ నటనలో కొనసాగుతూనే ఉన్నారు. లైఫ్ లో ఎలాంటి భంగపాటు అన్నదే లేకుండా ఇలా ఇంతవరకూ సాఫీగా సాగించడం ఈ రంగుల ప్రపంచంలో తనకు మాత్రమే సాధ్యమైందని నిరూపిస్తున్నారు.అయితే బ్రహ్మానందం తన సుదీర్ఘ కెరీర్ లో సంపాదించిన నికర ఆస్తుల విలువ ఎంతవరకూ ఉండొచ్చు? అంటూ నెటిజనుల్లో డిబేట్ కొనసాగుతోంది. కొందరు అభిమానులు సోషల్ మీడియాల్లో అందించిన సమాచారం మేరకు.. వివరాలు పరిశీలిస్తే ఇలా ఉన్నాయి.బ్రహ్మానందం ఒక్కో సినిమాకు 1-2కోట్లు ఆర్జిస్తున్నారు. దాదాపు 1000 పైగా చిత్రాల్లో నటించిన బ్రహ్మీ తన సంపాదనను తెలివైన పెట్టుబడులుగా పెట్టి భారీ ఆర్జకుడిగా ఎదిగారు. సుమారు 350కోట్ల మేర ఆస్తులను కలిగి ఉన్నారని సోషల్ మీడియాల్లో ప్రచారమవుతోంది.అయితే దీనికి సంబంధించి డా.బ్రహ్మానందం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదు. ప్రజల హృదయాల్లో నిలిచి ఉండడమే గొప్ప ఆస్తి. అది అతడు ఏనాడో సంపాదించారు. ఇతర ఆస్తులన్నీ బ్రహ్మీకి బోనస్ అని భావించాలి.

# శ్రీ లీల దూకుడు బాగుంది కానీ..?



కన్నడ భామల కు టాలీవుడ్ లో మంచి డిమాండ్ ఏర్పడింది. ఇప్పటికే రష్మిక మందన్న స్టార్ హీరోయిన్ గా సూపర్ క్రేజ్ తెచ్చుకోగా అదే దారి లో మరికొంతమంది భామలు వస్తున్నారు. రీసెంట్ గా వచ్చిన శ్రీ లీల కూడా టాలీవుడ్ లో అదరగొట్టేస్తుంది. తెలుగు లో మొదటి సినిమా పెళ్లిసందడి చేసిన ఈ అమ్మడు ఆ సినిమా తో ప్రేక్షకుల దృష్టి లో పడింది. ఇక రవితేజ ధమాకా తో తన డ్యాన్స్ తో ప్రేక్షకుల ను ఇంప్రెస్ చేసింది. శ్రీ లీల దూకుడు చూసి అమ్మడు స్టార్ మెటీరియల్ అని గుర్తించి వరుస అవకాశాలు ఇస్తున్నారు.ఈ క్రమంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సూపర్ స్టార్ మహేష్ నుంచి యువ హీరో వైష్ణవ్ తేజ్ వరకు ఛాన్స్ లు అందుకుంది. అయితే ఒక హిట్ పడగానే అరడజ ను ఛాన్స్ లు రావడం కామనే ఈ టైం లోనే శ్రీ లీల ఆచి తూచి అడుగులేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే శ్రీ లీల కు ముందు ఉప్పెన తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న కృతి శెట్టి కూడా ఇదే జోరు కొనసాగించింది. ఉప్పెన హిట్ పడగానే వచ్చిన ప్రతి అవకాశాన్ని చేస్తూ వెళ్లింది కృతి. తీరా చూస్తే ఆ సినిమాలు ముగిసే సరికి కెరీర్ రిస్క్ లో వెళ్లింది.కృతి చేసిన సినిమాలు కూడా తక్కువేమి కాదు కాని యంగ్ అండ్ డైనమిక్ హీరోల తోనే జత కట్టింది కానీ అవి వర్క్ అవుట్ కాలేదు. ఫైనల్ గా అమ్మడు సినిమా లో ఉంటే హిట్ అవుతుందా లేదా అన్న పెద్ద డౌట్ వచ్చేలా చేసింది. అయితే కృతి శెట్టి నటన పరంగా జస్ట్ ఓకే డ్యాన్స్ లు నాట్ ఓకే అని చెప్పొచ్చు. కానీ శ్రీ లీల అలా కాదు యాక్టింగ్ లో అదరగొడుతుంది.. డ్యాన్స్ లో ఫ్లోర్ ని షేక్ చేస్తుంది. దానివల్లే కృతి శెట్టికి శ్రీ లీల కు కచ్చితంగా తేడా ఉంటుందని అంటున్నారు.అయినప్పటికీ శ్రీ లీల చేస్తున్న సినిమాల తో చాలా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. శ్రీ లీల ప్రస్తుతం మహేష్ తో గుంటూరు కారం పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు చేస్తుంది. ఈ సినిమాల తో పాటు గా బాలకృష్ణ సినిమా భగవంత్ కేసరి లో ఒక ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుంది. ఈ సినిమాలన్నీ అమ్మడి ఇమేజ్ ని పెంచేస్తాయని చెప్పొచ్చు. స్టార్స్ తో పాటు గా యువ హీరో లు రాం వైష్ణవ్ తేజ్ లతో కూడా శ్రీ లీల జత కడుతుంది.మరి అమ్మడి ఖాతా లో పడిన ఈ సినిమాల వల్ల ఆమె కు ఎంత క్రేజ్ వస్తుంది అన్నది చూడాలి. శ్రీ లీల దూకుడు చూస్తుంటే త్వర లోనే టాప్ ప్లేస్ ని ఆక్రమించేలా ఉంది. ఇప్పటికే పూజా హెగ్డే రష్మికల కు షాక్ ఇచ్చేలా ఆఫర్లు అందుకుంటున్న శ్రీ లీల రానున్న రోజుల్లో మరిన్ని క్రేజీ ప్రాజెక్ట్ లు చేసే అవకాశం ఉందని చెప్పొచ్చు.

# మేని విరుపులతో మతులు చెడగొడుతున్న జాకీ

'సాహో'లో బ్యాడ్ బోయ్ వెంటపడే బ్యాడ్ గాళ్ గా యూత్ హృదయాల్లో తిష్ఠ వేసింది జాక్వెలిన్ ఫెర్నాండెజ్. ఈ శ్రీలంకన్ బ్యూటీ కి సౌత్ లో భారీ ఫాలోయింగ్ పెరిగింది ఈ పాట తో. ఆ తర్వాత సౌత్ లో వరుసగా అవకాశాలు క్యూకట్టాయి. పలు ఐటమ్ నంబర్లలో ను జాకీ నర్తించే అవకాశాల్ని దక్కించుకుంది. కోట్లా ది రూపాయల పారితోషికాలు అందుకుంది.బాలీవుడ్ లో భాయ్ సల్మాన్ అండ తో వరుస అవకాశాల్ని దక్కించుకున్న జాక్విలిన్ ఆ తర్వాత కాన్ మాన్ సుఖేష్ చంద్రశేఖర్ తో సాహచర్యం చేయడం 200 కోట్ల దోపిడీ కేసు లో చిక్కుకోవడం తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసు విచారణ సాగుతోంది. కండిషన్డ్ బెయిల్ పై బయట ఉన్న జాక్విలిన్ ఇప్పుడు తన సినిమాలు తాను చేసుకుంటూ బిజీ గా ఉంది.ప్రతిసారీ జాక్విలిన్ అవార్డ్ వేదికల పై స్పెషల్ నంబర్ల తో కేంద్రక ఆకర్షణగా వెలిగిపోవడం తెలిసినదే. అలాంటి సదవకాశాన్ని మళ్లీ సద్వినియోగం చేసుకుంది ఈ బ్యూటీ. ఫిల్మ్ఫేర్ అయినా.. దబ్యాంగ్ టూర్ అయినా లేదా ఎఐఈంలో ఇటీవలి ప్రదర్శన అయినా జాకీ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మనసుల్ని గెలవడంలో ఎప్పుడూ విఫలం కాలేదు. జాకీ నృత్యం కట్టి పడేస్తుంది. జాకీ ప్రదర్శనలు ప్రతిసారీ సోషల్ మీడియా లో ట్రెండింగ్ టాపిక్ గా మారుతున్నాయి.ఎఐఈం అవార్డ్స్ లో స్టేజ్-బర్నింగ్ ప్రదర్శనతో షో స్టాపర్ గా నిలిచింది జాకీ. సిజ్లింగ్ డ్యాన్స్ నంబర్ లతో ప్రేక్షకుల్లో గుబులు పెంచింది. జాకీ మేనివిరుపులు కిల్లింగ్ భంగిమల తో నర్తనలు మత్తెక్కించాయి. ఎఐఈంలో మరోసారి తనని తాను నిరూపించుకుంది. ఈ వేదిక పై 'జుమ్మే కీ రాత్' వంటి కొన్ని చార్ట్ బస్టర్ నంబర్ లను ..షో మీ ది తుమ్కా-పానీ పానీ బర్సా.. వంటి పాటల కు డ్యాన్సులు చేసింది. అభిమానులు ఆ నృత్యాల ను చూసి మురిసిపోయారు. ఈ అవార్డు ఫంక్షన్ లో జాకీ డ్యాన్సులు హైలైట్.

# జూనియర్ సల్మాన్ - సమంత రాష్ట్రపతి తో భేటీ

జూనియర్ సల్మాన్ - సమంత జంట గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జోడీ మేడ్ ఫర్ ఈచ్ అదర్! అంటూ ఇప్పటికే కాంప్లిమెంట్లు అందుకుంటున్నారు. సిటాడెల్ పోస్టర్లు వీడియోల తో ఇప్పటికే బోలెడంత హైప్ పెంచడం లో ఈ జంట సక్సెసైంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహిస్తున్న 'సిటాడెల్' భారతీయ వెర్షన్ మెజారటీ భాగం చిత్రీకరణ పూర్తయింది.ప్రస్తుతం ఇండియన్ వెర్షన్ 'సిటాడెల్' షూటింగ్ లో ఉన్న వరుణ్ ధావన్ - సమంతా రూత్ ప్రభు ఇటీవల సెర్బియా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సమావేశం నుండి ఫోటోల ను షేర్ చేస్తూ వరుణ్ ధావన్ ఇన్ స్టాగ్రామ్ లో ఇలా రాసాడు. టీమ్ సిటాడెల్.. ఇండియా గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ని కలిసే అవకాశం కలిగింది. సెర్బియాలో ద్రౌపది ముర్ము జీ. మేడమ్ ఏజూతీవబతిటవనిబినీటతినిటతిజీ .. మిమ్మల్ని కలవడం ఎంతో గొప్ప ఆనందాన్ని గౌరవాన్ని ఇచ్చింది... అని వ్యాఖ్యానించారు.వరుణ్ బ్లూ షర్ట్ - బ్లాక్ ప్యాంట్ లో ఫార్మల్ లుక్ డాపర్ గా కనిపించగా.. సమంత బ్లాక్ టాప్ - బ్లూ జీన్స్ లో గమ్మత్తుగా కనిపించింది. సామ్ స్మైల్ సో క్యూట్ అంటూ ఈ ఫోటోలు చూశాక అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు.

# మొదటి విడతలో రికవరీ చేసిన 652 మొబైల్ ఫోన్లను రికవరీ బాధితులకు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ జీ కృష్ణ కాంత్.

కర్నూలు జూన్ 10 విభారె న్యూస్.మొదటి విడతలో రికవరీ చేసిన 652 (రు.1 కోటి 30 లక్షల విలువ గల) బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్.పొగోట్టుకున్న మొబైల్ ఫోన్లను ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరి చేసి భాధితులకు అందజేశాం.మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో ఆదర్శంగా నిలిచిన కర్నూలు పోలీసులు.జిల్లా పోలీసు కార్యాలయంలో “ మొబైల్ రికవరీ మేళా ” కార్యక్రమం.మొబైల్ ఫోన్ పోతే ... లింకు ను క్లిక్ చేసి మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తాం.శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో ఏర్పాటు చేసిన “మొబైల్ రికవరీ మేళా”లో జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ఐపియస్ 652 మొబైల్ ఫోన్ లను బాధితులకు అందజేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను పోలీసులు కష్టపడి రికవరీ చేసి బాధితులకు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. డిఎస్పీ స్ధాయి నుండి సిఐ, ఎస్సై, ఎఎస్సై,హెడ్ కానిస్టేబుల్ ,కానిస్టేబుల్ స్ధాయి వరకు ఫీల్డ్ లో ఉండి ఎంతో కష్టపడి పని చేస్తేనే ఈ ఫలితం వస్తుందన్నారు.సైబర్ ల్యాబ్ పోలీసులు ప్రతి రోజు మానిటరింగ్ చేస్తుంటారన్నారు. అక్కడి లోకల్ పోలీసులకు కూడా సమాచారం ఇస్తూ తెలంగాణ, కర్ణాటక, కేరళ, మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి కూడా మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు.ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు. మొబైల్ ఫోన్ పోయినప్పుడు ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహరాలు, బ్యాంకు ఎటిఎం పిన్ ,బయోడేటా, ఇంటర్వ్యూ, ఇంటికి సంబంధించిన పత్రాలు, ఫోన్ నెంబర్ ల కాంటాక్టు లిస్టు, బంధు మిత్రుల ఫోటోలు ఇలా చాలా మిస్ అవుతామన్నారు.మొబైల్ ఫోన్ ను ఏప్పుడైనా పోగోట్టుకుంటే క్లిక్ చేసి గా ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్ వివరాలు అందులో పొందుపరిస్తే మొబైల్ ను రికవరీ చేసి ఇస్తామన్నారు. కేంద్రప్రభుత్వం కూడా సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ను ఏర్పాటు చేసిందన్నారు. మొబైల్ కొనుగోలు చేసేటప్పుడే మొబైల్ యొక్క ఐ ఎం ఈ ఐ నెంబర్, ఆ మొబైల్ లో వేసే సిమ్ కార్డు సి ఈ ఐ ఆర్ రిజిస్టర్ లో ఉండిపోతుందన్నారు.ఆ మొబైల్ పోగుట్టుకుంటే ఆ ఐఎంఈఐ నెంబర్ గల మొబైల్ లో సిమ్ కార్డు కాకుండా వేరే వారి యొక్క సిమ్ కార్డు వేస్తే ఆ సిమ్ కార్డు బ్లాక్ అయిపోతుందన్నారు. ఆ మొబైల్ లాక్ అయినట్టు కూడా సి ఈ ఐ ఆర్ నుండి సమాచారం వస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా మొబైల్ రికవరీ ని చేపడుతుందన్నారు.ప్రోఫెషనల్ దొంగతనాలు జరిగినప్పుడు మొబైల్ ఫోన్ లను రికవరీ చేయడం చాలా కష్టంగా ఉంటుందన్నారు.మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే ఆ మొబైల్ లోని సిమ్ కార్డు ఫోన్ నెంబర్ బ్లాక్ చేయించాలన్నారు. ఆ సిమ్ కార్డు బ్లాక్ చేయించకపోతే ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు, ఓటిపి ల ద్వారా డబ్బులు డ్రా చేసే అవకాశం ఉంటుందన్నారు. మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. 652 మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును అభినందిస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని,జిల్లా ఎస్పీకి, కర్నూలు పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో...1)మహమ్మద్ అలీ ? నందికొట్కూరు.కర్నూలు ఆర్టిసి బస్టాండ్ లో బస్ ఎక్కి నందికోట్కూరు వెళ్ళేటప్పుడు నా మొబైల్ ను దొంగలించారు. కర్నూలు ఒకటవ పట్టణ పోలీసుల సహాయంతో కర్నూలు పోలీసు వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.కేరళ రాష్ట్రం నుండి నా మొబైల్ ను రికవరీ చేసి ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. 2)పావని ? పగిడ్యాల.కర్నూలు ఐసిడిఎస్ డిపార్ట్ మెంట్ లో పని చేస్తున్నాను.కలెక్టరేట్ బస్ స్టాప్ దగ్గర బస్సు ఎక్కుచుండగా నా మొబైల్ పోయింది. ఆఫీస్ డేటా మొబైల్ లో ఉండేది చాలా బాధ పడ్డాను.నా జీతంతో కొన్న మొబైల్ తిరిగి రావడం చాలా ఆనందంగా ఉంది. 3)కె.వెంకట సుబ్బరావు ? పల్నాడు జిల్లా.కోటప్పకొండ శివరాత్రి తిరునాళ్ళలో నా మొబైల్ పోయింది. నరసరావు



పేట పోలీసుల సహాయంతో కర్నూలు పోలీసు వెబ్ సైట్ కి వెళ్ళి ఫిర్యాదు చేయడం జరిగింది. విజయవాడలో నా మొబైల్ ను రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉంది. 4)శిల్ప ?గద్వాల జిల్లా. తెలంగాణ రాష్ట్రం ,గట్టు మండలం, మల్ధకల్ జాతర లో నా మొబైల్ ఫోన్ పోయింది. తెలిసిన వారి ద్వారా కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు పిర్యాదు చేయడం జరిగింది. హైదరాబాద్ లో నా ఫోన్ ను రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉంది.5)అనిల్ కుమార్ ? పత్తికొండ ఆదోని గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఆటోలో వెళ్తుంటే నా మొబైల్ పోయింది. ఒక ప్రవేట్ కంపెనీలో పని చేస్తున్నాను.పూర్తిగా ఆశలు వదులుకున్నాను. నా మొబైల్ దొరకదని అనుకున్నాను.మొబైల్ దొరకడం చాలా హ్యాపీగా ఉంది. 6)అయ్యలప్ప ? ఆదోని .మదిరె గ్రామంలోని జాతరలో కోలాటం ఆడుతుంటే నా మొబైల్ ను దొంగలించారు. ఫోన్ లేకపోతే నా బిజినెస్ అంత పోయిందనుకున్నాను. కర్నూలు పోలీసులు కష్టపడి నా మొబైల్ ను వెతికి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. 7) జి. సాగర్ ? ఎమ్మిగనూరు. మధ్యతరగతి కుటుంబం మాది. ఉద్యోగం కొరకు బెంగుళూరు వెళుతుంటే ఎమ్మిగనూరు బస్టాండ్ లో ఫోన్ దొంగలించారు. కర్నూలు పోలీసు వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని పోయిన నా మొబైల్ నా దగ్గరకు రావడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ,సైబర్ టీం పోలీసులకు హృదయ పూర్వక ధన్యవాధాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు పట్టణ డిఎస్పీ విజయ శేఖర్, సిఐ లు అబ్దుల్ గౌస్,శ్రీనివాసులు, శంకరయ్య,సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం ఎస్సై వేణుగోపాల్, ఎస్సై పెద్దయ్య నాయుడు, సైబర్ ల్యాబ్ టీం ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు పది రోజులు సెలవులు పొడిగించాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్




కర్నూలు, జూన్ 10విభారె న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలలకు పది రోజుల సెలవులను తొలగించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని సీఆర్ భవన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశాన్ని ఉద్దేశించి అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ఎండ తీవ్రత ఇంకా ఎక్కువ అవుతూనే ఉందని ఇప్పటికైనా గాని ఇంకా కొన్నిచోట్ల ఎండలతో కూడినటువంటి వడగాల్పులు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయని ఇటువంటి పరిస్థితులలో పాఠశాలలు పున ప్రారంభిస్తే విద్యార్థులు వడదెబ్బలకు ఎండ తీవ్రతకు ఆరోగ్యాలు చెడగొట్టిన అవకాశాలు ఉన్నాయని అందుకోసం గతంలో కూడా ఏప్రిల్ 24 ఇవ్వవలసిన సెలవులు కూడా 30న ఇవ్వడం జరిగినదని అటువంటి దాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని పది రోజులు ఎండ తీవ్రత తగ్గేవరకు పాఠశాలలకు సెలవులు తొలగించాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి జి.మునిస్వామి నగర సహాయ కార్యదర్శి విజయ్ నగర నాయకులు బన్నీ. తులసి లు పాల్గొన్నారు.

## రాజగోపుర నిర్మాణం కొరకు విరాళం అందజేసిన డోన్ వాస్తవ్యులు.



కౌతాళం జూన్ 10 విభారె న్యూస్.శ్రీ నరసింహ (ఉరుకుంద) ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం నిర్మాణం కొరకు డోన్ వాస్తవ్యులు తల్లం ద్వారక వాసు, తల్లం పద్మజ వారు శనివారం రు.1,00,000/- ఆన్లైన్ ద్వారా విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఉప ప్రధాన అర్చకులు పూజన్న స్వామి, ప్రకాష్ స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా అవార్డు అందుకున్న నడికుడి వెంకటేశ్వరరావు



గుంటూరు:-గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోషల్ మీడియా అభినందన సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలో ఐటీడీపీ తరుపున అత్యధికంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా అవార్డు అందుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కుమ్మర శాలివాహన సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్,పిడుగురాళ్ల పట్టణ 13వ వార్డు ప్రధాన కార్యదర్శి,ఐటీడీపీ కోఆర్డినేటర్ నడికుడి వెంకటేశ్వరరావు

# ఎమ్మెల్యేగా నేను ఉన్నంతవరకు రైతులెవ్వరూ అధైర్యపడవద్దు



నంద్యాల : మహానంది మండలంలో తీవ్రమైన గాలి వాన సృష్టించిన బీభత్సవం కారణంగా నేలకు ఒరిగిన అరటి తోటలను నేడు శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి పరిశీలించి రైతులను పరామర్శించారు. అధికారులతో మాట్లాడి పంట నష్టం అంచనాలు త్వరగతిన రూపొందించాలని ఆదేశించారు.ముందుగా ఎమ్మెల్యే బుక్కాపురం గ్రామం నుండి మొదలుకొని మధుగు తిమ్మాపురం, అల్లీనగరం, శ్రీనగరం, గోపవరం గ్రామాల పంట నష్టాల పొలాలను పరిశీలించారు రైతులు జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే గారికి వివరించాగా వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గారికి ఎమ్మెల్యే ఫోన్ చేసి రైతులతో మంత్రి గారితో మాట్లాడించారు రైతులు వారి పంట నష్టాల సమస్యలను మంత్రి గారికి వివరించాగా ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుందని మంత్రి గారు రైతులకు ధైర్యం కల్పించారు,అలాగే రైతులు

### రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి

ఎదురుకుంటున్నసమస్యలను, పంట నష్ట తీవ్రత నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి ఎమ్మెల్యే చరవాణి ద్వారా సమాచారం అందించి త్వరగతిన పంట నష్టం అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పంట నష్ట బాధిత రైతులకు ప్రభుత్వం మరియు నేను అండగా ఉంటానన్నారు. ఇది రైతు ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతుకు అండగా ఉంటామని త్వరలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారిని కలిసి రైతులకు జరిగిన నష్టాన్ని వివరించి పూర్తిగా నష్ట పరిహారాన్ని అందించాలని విన్నపిస్తానని రైతులెవ్వరూ అధైర్య పడవద్దని ధైర్యం ఇచ్చారు,పంట నష్టాల అంచనాలను సేకరించే విషయంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు పార్టీలకు, మతాలకు అతీతంగా నష్ట పోయిన ప్రతి రైతు పొలాన్ని అంచనా వేయాలని నష్ట పరిహారం అందలేదని రైతులు నా వరకు వస్తే అధికారులు చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో కూడా పంట నష్టాలు చూసాం కానీ ఇంత త్వరగతిన పంట నష్టం నమోదు చేయడం, వ్యవసాయ శాఖ మంత్రి గారితో నేరుగా రైతులతో ఎమ్మెల్యే మాట్లాడించి, జిల్లా కలెక్టర్ గారికి పంట నష్టం నమోదు త్వరగతిన పూర్తి చేయాలని రైతుల సమక్షంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చెప్పడం పలువురు రైతులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు

## విద్యుత్ పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న వైసీపీ సర్కార్

### పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి సిపిఎం డిమాండ్




కర్నూలు కార్పో రేషన్ ట్రూ ఆప్ సర్దుబాటు ఎఫ్ పిపిసిఏ ఇలా రకరకాల పేర్లతో జనాన్ని బాదేస్తున్న వైసీపీ సర్కార్ ఏనాడో వాడుకున్న కరెంటుకి ఆనాడే బిల్లు కట్టేసిన విద్యుత్ సంస్థలు లెక్కలు వేసుకొని మీరు చెల్లించిన బిల్లులు చాలలేదనే నేపంతో జగన్ ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలు వేస్తుందని,మోలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా వ్యవహరిస్తున్నట్లు సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఎం..రాజశేఖర్ ధ్వజమెత్తారు. శనివారం పాతబస్తీలోని పూల బజార్ లో సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను సంభవించుకోవాలని నిరసన కార్యక్రమం సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు డి.అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు ఇంటి పన్ను,కులాయి పన్నుతో పాటు చెత్త పన్ను,కూడా కట్టించుకుంటున్న చెత్త ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు.అదే విధంగా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేసి ప్రజల నడ్డి విరగొడుతున్న వైసిపి సర్కార్ కి ఇది చాలదని మళ్ళీ యూనిట్ కి 40 పైసలు చొప్పున కరెంట్ చార్జీలు పెంచడం హేయమైన చర్యగా వారు అభివర్ణించారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి అడుగులకు మడుగులు ఒత్తుతూ తాన అంటే తందానా అంటూ వైసీపీ సర్కార్ వ్యవహారం ఉందని వారు నిప్పులు చెరిగారు.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోయినప్పటికి నరేంద్ర మోడీ మాటను జవదాటకుండా పాలన చేస్తున్నట్లు చెప్పారు.ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో ప్రజలకు వెన్నంటి ఉండి ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రజల పైన మోయలేని భారాలు వేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మాత్రం ప్రజలపై చిత్తశుద్ధి ఉన్న వైసిపి సర్కార్ తక్షణమే కరెంట్ చార్జీలను ఉపసంహరించుకోవాలని,సర్దుబాటు పేరుతో వసూల్ చేసిన బిల్లులను వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు.లేనిపక్షంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి ప్రజా ఆగ్రహానికిగురై 2014వరకు రాజకీయంగా సమాధి కాబడిందని చెప్పారు.

## గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా, ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి , జూన్ 10 జిల్లాలో జూన్ 11న నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లను చేసి సజావుగా అభ్యర్థులకు ఇబ్బంది కలుగకుండా నిర్వహించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.శనీవారం మున్సిపల్ సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 2369 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోని అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి రూమ్ లో ఫ్యాన్లు తిరిగే విధంగా, సరైన బల్లలు, లైటింగ్ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, రూట్ అధికారులు పరీక్షా మెటీరియల్ ను స్ట్రాంగ్ రూం నుండి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, పరీక్ష అనంతరం కలెక్టరేట్ లోని రిసెప్షన్ సెంటర్ లో టి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190